VISALAANDHRA VIJAYAWADA Phone No 376

4 పైజీలు ఒక లణా రిజిస్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ: శనివారం ఏప్రిల్ 7; 1956 ★ సంచిక 377

భారత - రష్యా నౌకా ఒడంబడిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

భారత - సోవియట్ నౌకా ఒప్పందిక్పై చేటి ఉదయం ఇక్కడ సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం ఉక్కు ప్రభుత్వాలూ ఆనేసి నౌకలను పరస్పరాలో మైత్రి. ఆసు నౌకల మొత్తం భారమితి 55 వేల టన్నులుంటుంది.

పార్లమెంటు సభ్యులకు విదేశ భాషలు బోధించే స్కూలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

పార్లమెంటు సభ్యులకు విదేశ భాషలు నేర్పడానికి ఢిల్లీలో ఆంధ్ర రాష్ట్రాల భవనంలో ఒక స్కూలును ప్రారంభిస్తున్నారు. ఏప్రిల్ 9వ తారీఖున స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఈ స్కూలును ప్రారంభిస్తారు. ఫ్రెంచ్, జర్మన్ భాషలు బోధిస్తారు.

ప్రభుత్వ తీర్మానంతోసహా రాష్ట్రాల బిల్లుకు శాసనసభ ఆమోదం

విశాలాంధ్ర అంతటా 1962 లో ఎన్నికలు జరపడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని సూచన

కింగ్‌జార్జి ఆస్పత్రి పని వారి సమ్మె విరమణ

శ్రీ కె. ఎల్. నరసింహం, శ్రీకళా వెంకట్రావు గార్ల సంప్రదింపుల ఫలితంగా

(విశాలాంధ్ర విలేఖరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 6

ఆంధ్రరాష్ట్ర క్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. ఎల్. నరసింహం (ఎం. పి.) గారు నిన్న మధ్యాహ్నం ఆంధ్ర ఆరోగ్యశాఖా మంత్రి శ్రీకళా వెంకట్రావుగారితో జరిపిన చర్చల ఫలితంగా విశాఖపట్నం కింగ్‌జార్జి ఆస్పత్రి పనివారలు సమ్మె విరమించారు. రాష్ట్ర ఆస్పత్రి పనివారల సంఘం అధ్యక్షులు శ్రీ వీర భద్రంగారు పనివారల సమక్షంలో తమ నిరాహారదీక్ష విరమించారు.

నిన్న సాయంకాలం ఆస్పత్రి పనివారల సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. శ్రీ నరసింహంగారు మంత్రితో జరిపిన చర్చల పర్యవసానాన్ని గురించి చర్చించారు. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా నిన్న సాయంకాలమే సమ్మె విరమించడానికి నిశ్చయించారు. రేపటినుండి పనిలోకి వెళ్ళాలని పనివారందరికీ విజ్ఞప్తి చేశారు. పనివారి కోర్కెల సాధనకు నిరాహార వ్రతంలోనున్న శ్రీ వీరభద్రుడుగారికి సమావేశంవారు కృతజ్ఞత కనిబుచ్చుతూ, వెంటనే నిరాహారవ్రతం విరమించవలసిందిగా ఆయనను కోరారు. (వారి విజ్ఞప్తిని అంగీకరించి శ్రీ వీరభద్రంగారు నిన్న సాయంకాలమే వారి సమక్షంలో నిరాహారవ్రతం విరమించారు.)

ఆస్పత్రి పనివారి న్యాయసమ్మతమైన కోర్కెలను అతిత్వరలో పరిష్కరించడానికి వీలుగా వివిధ పద్ధతులలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినందుకు, సమ్మెనిర్వహణ ఉదారంగా విజయవంతం చేసినందుకు సమ్మె ద్వారం ప్రదర్శించినందుకు రాష్ట్రంలోని ప్రజానీకాన్నీ, క్రేడ్ యూనియన్లనూ, ముఖ్యంగా విశాఖపట్నం ప్రజలను, క్రేడ్ యూనియన్లను అభినందించారు.

అధికారుల పైఖరి

మొన్న సాయంకాలం ఆస్పత్రి పనివారల సంఘం చేసిన తీర్మానాన్ని పురస్కరించుకొని మరల పనిలోకి వెళ్ళడానికి వీలుగా ఒక రోజు పట్టింది. ఎనిమిది రోజుల ఆసక్తిరం సమ్మెను విరమించాలని ఆ సమావేశంలో నిశ్చయించారు. అదే విషయం పనివారు నిన్న వుదయం కింగ్‌జార్జి ఆస్పత్రికి పోజుకయ్యారు. పనిలో ప్రవేశించగానే రాము. సమ్మెలో పాల్గొన్నవారి పేరే కారణం చేత ఎవరినీ విట్టిస్తే చేయరని వారి అభిప్రాయం. కాని ఆస్పత్రి అధికారులు ఇందుకు భిన్నంగా ప్రవర్తించారు. పనివారలలో ప్రతిఒక్కరూ, తాను యూనియన్ సలహాపై ఇన్నిరోజులు సమ్మెలో పాల్గొన్నానని, ఇప్పుడు తాను డ్యూటీలో ప్రవేశించేందుకు అనుమతించాలని కోరుతూ వ్యక్తిగతంగా దరఖాస్తులివ్వాల్సివచ్చింది. ఈ విషయం అడిగినందువల్ల పనివారు మధ్యాహ్నం డ్యూటీలోకి వెళ్ళిపోయారు. తరువాత నిన్న సాయంకాలం ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావుగారి ఆహ్వానాన్ని అందుకొని, శ్రీ కె. ఎల్. నరసింహంగారు ఆయనను కలుసుకొన్నారు. చర్చల తరువాత, ఆయన జోక్యం కల్పించుకొన్న మీదట పనివారు తిరిగి డ్యూటీలోకి వెళ్ళడానికి మధ్యాహ్నం 3 గంటలకు అధికారులు ఆదేశించినట్లు తెలిసింది. ఆస్పత్రి అధికారులు పనివారు డ్యూటీలోకి వెళ్ళారు. ఆస్పత్రి అధికారులం పనివారినుండి వ్యక్తిగతంగా దరఖాస్తులు కోరడం సంఘ స్వాతంత్ర్యాన్ని అరికట్టడమే కాగలదని సమావేశంవారు అభిప్రాయపడ్డారు.

శ్రీ మఖ్‌లాల్ గాంధీ మరణం

డర్బన్, ఏప్రిల్ 5

మహాత్మాగాంధీ రెండవ కుమారులయిన శ్రీ మణిలాల్ గాంధీ నేటాల్ రాష్ట్రంలో ఫీనిక్స్‌లోని తన స్వగృహంలో నేడు మరణించారు.

ఆయన డిసెంబరునుండి సెరిబ్రల్ థ్రాంబోసిస్ జబ్బుతో బాధపడుతూ వున్నారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వపు జాత్యహంకార విధానాలను ప్రతిఘటించి సాగిన పోరాటంలో ఆయన మొదటినుండి ప్రముఖపాత్రను నిర్వహిస్తూ వచ్చారు. చాలాసార్లు జైలుకి వెళ్ళారు. "ఇండియన్ ఒపీనియన్" అనే పత్రికను నడుపుతూ వచ్చారు.

కాశ్మీరు సమస్యపై భారత వైఖరి

శాంతికి విభూతం కాబోదని ప్రధాని స్పష్టీకరణ

అలహాబాదు, ఏప్రిల్ 5

కాశ్మీరు విషయంలో భారత ప్రభుత్వం అవలంబించిన వైఖరి ఆసియాలో శాంతికి విభూతం కాబోదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ స్పష్టీకరించారు. నేటి పరిస్థితులలో భారతప్రభుత్వం అనుసరించదగు వైఖరిక ఉత్తమ మార్గమిదేనని తాను భావిస్తున్నట్లు ఆయన అన్నారు.

ఇదికాక మరేమార్గాన్ని అనుసరించినా విషమ సమస్యలు తలెత్తుతాయనీ, కొసకు అవి పాక్ అభ్యర్థుడన్నట్లు శాంతికి విభూతంగా పరిణమించవచ్చునని నెహ్రూ అన్నారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నాలు ప్రారంభించి ఇప్పటికి ఎనిమిదేళ్లు X డిచాయన్నారు. ఈలోగా ఆ సమస్యతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధం వున్న పక్షములు రెండుమూడు సార్లు మారాయన్నారు. పాకిస్తానుకు అమెరికా ఆయుధాలు సరఫరా చేయడమన్నది ఆ సంఘటనలలో ఒకటి అన్నారు.

పరోక్షంగా ఈసమస్యకు సంబంధించిన సంఘటనలు ఆగ్నేయాసియా, బాండుంగు కూటముల నిర్మాణమనీ, ఫూటాలు కాశ్మీర్ సమస్యలో ఎలా జోక్యం చేసుకొంటున్నదో ఇటీవలి కరాచీ సమావేశంలో తేటతెల్లమయిందని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇవన్నీ ఇటీవల జరిగిన పరిణామాలనీ, వీటికీ కాశ్మీర్ సమస్యకూ సంబంధమున్నదనీ ఆయన అన్నారు.

పాక్ ఆక్రమిత కాశ్మీరుపై బలప్రయోగ వాంఛ

భారత దేశానికి లేదని ప్రధాని స్పష్టీకరణ

అలహాబాదు, ఏప్రిల్ 5

పాకిస్తాన్ ఆక్రమణలోవున్న కాశ్మీరు భూభాగంమీద బలప్రయోగాన్ని చేసే వుద్దేశం భారతప్రభుత్వానికి కింత మాత్రమూ లేదని ప్రధాని నెహ్రూ ఇక్కడొక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

"ఆజాద్ కాశ్మీరు" ప్రజలను విముక్తి చేయడానికి భారత ప్రభుత్వం ఏసైనా ప్రయత్నం చేయుదలచుకొన్నదా అని విలేఖరులడిగిన ప్రశ్నకు ఆయన ఇలా జవాబిచ్చారు:

ఆక్రమణలో యున్న విరమణరేఖ వున్నదనీ, దానికిరువైపులా సాయుధ సేనలున్నాయనీ మీరు జ్ఞాపకముంచుకోవాలి. ఒక సైపునుంచి మరొక సైపుకు అధికాక్రమణ ప్రజలు వెళ్ళడానికి సాయుధ సేనలు ఉపక్రమించడమంటే ఆంతర్జాతీయంగా ఘర్షణ కారణమవుతుంది. అంతేకాక ఎక్కువమంది ప్రజలు ఆ సైపు నుంచి ఈ సైపుకు వలసపోవడం ఉద్రిక్తతలు సెట్టవలసి వచ్చింది. ఇలా అక్రమంగా సెట్టివేతప్పటికి వందలాది ప్రజలు ఈ సైపుకు వచ్చారు. అయితే వీరందరికాలవారూ కష్టనష్టాలకు మనం భరించడం సాధ్యంకాదు.

పాకిస్తాన్ ఆక్రమిత భూభాగంపై ఏ విధమైన బలప్రయోగంచేసే వుద్దేశ్యమూ మనకులేదు.

పాకిస్తాన్ భారత-పాక్ సరిహద్దు వద్ద తన సేనలను మోహరిస్తున్నదని వచ్చే వార్తల్లో నిజమేమైనా వుందా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు, ఈ వార్తలలో నిజమెంతవుందో తనకు తెలియదని శ్రీ నెహ్రూ జవాబిచ్చారు. పాకిస్తాన్ సేనల్లో మోహరింపుని పంజాబు సరిహద్దులోగాని వారు మోహరించి వుంచినా మాట మాత్రం వాస్తవం అని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌నుంచి దాడి వీలైనా జరిగే పక్షంలో గాన్ని ఎదుర్కొనడానికి తగిన వీర్యాట్లు భారత ప్రభుత్వం చేసిందా అన్న ప్రశ్నకు "ఏమీ లేకుండా జాగ్రత్తలో వుండడం సహజంకదా" అని శ్రీ నెహ్రూ సమాధానం ఇచ్చారు.

భద్రతా సమితికి కాశ్మీర్ సమస్య

పాకిస్తాన్ నిర్ణయం

కరాచీ, ఏప్రిల్ 6

కాశ్మీర్ సమస్యను తిరిగి భద్రతా సమితికి నివేదిస్తున్నట్లు పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ అలీ నేడు పార్లమెంటులో ప్రకటించారు. ఇటీవల నెహ్రూ చేసిన ప్రకటన దృష్ట్యా ప్రత్యక్ష సంప్రదింపులు ఇక ప్రయోజనకరమైన ఫలితాలు ఇవ్వవని అయన అన్నారు. కాశ్మీర్ సమస్యను భద్రతా సమితికి తీసుకుపోవలసిందేనని అన్నారు.

భారత-ఇండొనేషియా మైత్రి

ఇరోధికం కాగలదని ఆలీశాస్త్రో అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

భారత-ఇండొనేషియాల మైత్రి బాండుంగులో ప్రకటించిన "దశ శీలాలు" ప్రాతిపదికగా ఇకముందు ఇంకా ప్రగాఢం కాగలదని ఇండొనేషియా ప్రధాని ఆలీశాస్త్రి అభిప్రాయపడ్డారు.

ఢిల్లీలో అభిజోతో కొద్ది ప్రభుత్వాన్ని ఫ్రతిపక్షనిరాయకుకు ఆహ్వానిస్తూ ప్రధాని నెహ్రూ పత్ర రాసినట్లు ఆయన ఇవాళ పార్లమెంటులో ఇండొనేషియా ప్రజలకు భారతప్రజలతో వున్న స్నేహ సంబంధం చాలా సంతోషకరం అన్నారు. ఇండొనేషియాలో ప్రభుత్వాధ్వర్యంలో ఏ పని చేయడానికి అనువైన వాతావరణం లేని అన్నారు.

తుంగభద్ర, పర్లాకిమిడి ప్రాంతాలను సూతన రాష్ట్రంలో చేర్చాలని అభ్యర్థన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 6

ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానంలోనూ, శాసన సభ ఆమోదించిన సవరణలలోనూ చేసిన సూచనల ప్రకారం రాష్ట్రాలపునర్నిర్మాణ బిల్లును సవరించాలని ఆంధ్ర శాసన సభ నేడు తీర్మానించింది.

రాష్ట్రాల బిల్లును శాసనసభ విదు గోజులపాటు చర్చించింది.

విశాలాంధ్ర రాష్ట్రాన్ని కొత్త రాష్ట్రంగా పరిణమించాలని తీర్మానంలో వున్న భాగాన్ని తొలగించాలనీ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సవరణను సభ్యులు ఆమోదించారు. "రాజ్యాంగ విధిస్థానైనప్పటికీ విశాలాంధ్ర అంతటికీ 1962 లోనే సాధారణ ఎన్నికలు జరపాలని" తీర్మానంలో వున్న వాక్యాన్ని 1962 లోనే సాధారణ ఎన్నికలు జరపడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలనే వాక్యాన్ని చేర్చడానికి సభ్యులు ఆమోదం తెల్పారు.

చారిత్రిక పెట్టుబడిసంస్థ

ఆంధ్ర చారిత్రిక పెట్టుబడి

సంస్థలుగూర్చి రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లులో ప్రస్తావనలేదు. అందుకలను ముఖ్యమంత్రి ఆంధ్రసంస్థను చారిత్రిక బాధ్యతగా పెట్టుబడిసంస్థలో సంలీనం చెయ్యాలని ఒక సవరణ ప్రతిపాదించారు. దీనినికూడా శాసన సభ ఆమోదించింది.

ఎగువసభ పట్టనే సవరణ ఓటమి

విశాలాంధ్ర రాష్ట్రానికి ఎగువ సభ అవసరమని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు ప్రతిపాదించిన సవరణ 14.50 ఓట్లతో వీగిపోయింది.

ఆంధ్రప్రాంతంలో కూడ 1957 లోనే శాసన సభకు ఎన్నికలు జరపాలని శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, వావిలాల గోపాలకృష్ణయ్య, బి. దొన్నసభాపతిగార్లు ప్రజాశేషత్తిన సవరణ వీగిపోయింది. సవరణకు అనుకూలంగా 14 ఓట్లు వ్యతిరేకంగా 50 ఓట్లు వచ్చాయి.

తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణ నిర్వహణను పూర్తిగా ఆంధ్ర ప్రభుత్వానికి అప్పగించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వల్లూరిపాటి నాగ రెడ్డిగారు ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది.

ఫజలీ కమిషన్ సిఫారసు ననుసరించి తుంగభద్ర పాక్షెట్ప్రాంతాన్ని ఆంధ్ర - తెలంగాణాలలో చేర్చాలని శ్రీ కాళేశ్వరరావుగారు ప్రతిపాదించిన సవరణను శాసనసభ ఆమోదించింది.

ఫ్లాట్‌ఫిమ్ ప్రాంతాన్ని విశాలాంధ్ర రాష్ట్రంలో చేర్చాలని శ్రీ అక్కిలాపు లక్ష్మణరావుగారు ప్రతిపాదించిన సవరణను సభ ఆమోదించింది.

ఆంధ్రకు ప్రాంతీయ సంఘం అనవసరం

విశాలాంధ్రలో ఒక్కొ ప్రాంతానికి ప్రాంతీయసంఘం ఉండాలనీ, ఆంధ్ర ప్రాంతానికి అటువంటి సంఘం లేదనీ శ్రీ కాళేశ్వరరావుగారు ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది. సవరణకు శాసనసభ్యులు అనుకూలంగా ఓటు చేయలేదు.

మండల సంఘాలకిచ్చే అధికారాలు ఆ మండలాలలోని రాష్ట్రాలకూ, ఎంద్ర ప్రభుత్వాలు పంచుకోవాలనీ, శాసన సభ్యులు ఎన్నుకొన్న ప్రతినిధులతో

14 వేల ఎకరాల్లో ఖిలాయి కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

ఖిలాయి ఉక్కు కేంద్రానికి, ఆక్కడ ఏర్పాటే బ్లాస్టిక్ ము మూత్ర 14 వేల ఎకరాల భూమి అవసర మవుతుంది. అందులో 8500 ఎకరాలను ప్రభుత్వం అప్పుడే స్వాధీన పరచుకొంది.

ఖిలాయి కేంద్రం ఏర్పడినందువల్ల ను మా రు 1200 కుటుంబాలవారు నిర్వాసితు లవుతారని అంచనా వేయబడింది. వీరిలో వీలైనంత ఎక్కువ మంది కి ఉక్కు కేంద్రంలో పని కల్పించాలనుకొన్నారు. రూపాయలా కేంద్రంలో ఇచ్చిన్టే వీరి భూమి ఫుటలకుకూడ పరిహారం ఇవ్వబడ తుంది.

కేంద్రమంత్రి శ్రీ కృష్ణమాచారి ఈవేళ లోక్‌సభలో మాట్లాడుతూ, సైబీరియాలు ఇచ్చారు.

మోలే ప్రకటనకు పశ్చిమజర్మనీ ప్రభుత్వ అసమ్మతి

బాన్, ఏప్రిల్ 5

యూరపియన్ భద్రత, జర్మనీ ఏకీకరణలకన్న ముందుగా, నిరాయుధీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ ట్రేంచి ప్రధాని మోలే చేసిన సూచనను తాము గట్టిగా వ్యతిరేకిస్తున్నామని పశ్చిమ జర్మనీ విదేశాంగశాఖ ప్రకటించింది.

ఆ సెరిక్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోలే వెల్లడించిన అభిప్రాయాలు పశ్చిమ జర్మనీ ఆస్వాస్థ్యాన్ని, వినుర్భరీ కేంద్రస్థాంచా యని ఈ ప్రకటన తెలిపింది. నిరాయుధీకరణ చర్చలు జయప్రదం కావాలంటే, ముందు జర్మనీ సమైక్యమై యూరపు భద్రతా వ్యవస్థ స్థాపించబడాలని పశ్చిమజర్మనీ ప్రభుత్వం భావిస్తోంది.

"ఇపుడు ట్రేంచి ప్రధాని చేసిన ప్రకటన మాస్తే, సోవియట్ కోరిన రహస్యపత్రమాన్ని ఆయన అంగీకరించినట్లే కనిపిస్తున్నది" అని ఈ ప్రకటన అంటున్నది.

బెంగాలు- బీహారు లీనీకరణ

ఇంకా ఆలోచనలు సాగుతూనే వున్నాయని శ్రీ నెహ్రూ

అలహాబాదు, ఏప్రిల్ 5

బెంగాల్ - బీహార్ విలీన సమస్యను గురించి ఇంకా ఆలోచనలు సాగుతూనేవున్నాయని ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

అసలు ఆ ప్రతిపాదనను తొలుత చేసినది బెంగాలు- బీహారు ఛాంబరేనని, అందుకని సంప్రతింపులు వారిమధ్యనే జరుగుతున్నాయనీ, కేంద్రానికి వాటితో సంబంధంలేదని చెప్పారు. ఆ ప్రతిపాదన మాత్రం ఉద్రిక్తమైనదని ఆయన వ్యాఖ్యానించారు.

సింహళ ఎన్నికల్లో ప్రభుత్వ పక్షానికి ఘోర పరాజయం

★★★

ఫలితాలు తెలిసిన 34 స్థానాలలో 23 ప్రతిపక్ష ఐక్య సంఘటన కైవశం

కొలంబో, ఏప్రిల్ 6

సింహళ పార్లమెంటు ఎన్నికలలో నేటి మధ్యాహ్నం వరకు తేలిన ఫలితాలనుబట్టి పాలకవర్గ పార్టీ అయిన యునైటెడ్ నేషనల్ పార్టీ చిత్తుగా ఓడిపోవడం తప్పదని స్పష్టమైంది. ప్రధాన ప్రతిపక్షమైన విశ్వసంఘటనకు 23 స్థానాలు రాగా, ప్రభుత్వపక్షానికి 5 స్థానాలే లభించాయి.

సింహళ పార్లమెంటు ఎన్నికలలో పోలింగ్ నిన్ననే జరిగింది. ఓట్ల లెక్కింపుకూడా నిన్ననే ప్రారంభమైంది. నేటి మధ్యాహ్నానికి 34 సీట్ల ఫలితాలు ప్రకటింపబడ్డాయి. వీటిలో ఐక్యసంఘటనకు 23 స్థానాలు, యునైటెడ్ నేషనల్ పార్టీకి 5 స్థానాలు, ఇంక సమసమాజ పార్టీ నాయకుడు ఫిలిప్ గునవర్ధన, కమ్యూనిస్టు పార్టీ 1, స్వతంత్రులకు 1 లభించాయి. నిన్న పోలింగ్ జరిగిన మరొక 8 స్థానాల ఫలితాలు ఇంకా తేలవలసి వుంది.

ఇంతవరకు కోలేబలాలా మంత్రివర్గంలోని ఏడుగురు మంత్రులు ఓడిపోయారు. ప్రధాని కోలబలాలా, పార్లమెంటు స్పీకర్ ఎ. ఇ. గూనసింఘేలు మాత్రమే ఇంకరకు గెలుపొందారు.

మొత్తం 89 నియోజకవర్గాలలో 34 లో నిన్న పోలింగ్ జరిగింది. వీటి నుండి 42 మంది సభ్యులను ఎన్నుకుంటున్నారు. మిగతా నియోజకవర్గాలలో మరి రెండు దఫాలుగా పోలింగ్ జరుగుతుంది.

కమ్యూనిస్టు నాయకుడు పీటర్ కెనమన 18,500 ఓట్లు మెజారిటీతో భూవిజయం సాధించారు. కొలంబో కేంద్ర నియోజకవర్గంనుంచి ఈయన ఎన్నికయ్యారు.

కార్మికమంత్రి డాక్టర్ యం. వి. యం. కిరిలేని ఇటీవల వరకూ బ్రహ్మణుగా పనిచేసిన యం. యస్. పెరిస్ అనే అభ్యర్థి ఓడించారు.

ఇంతవరకు తేలిచివారిలో ఇద్దరు మహిళలున్నారు. అంర ఇందిరా పాల్ట్ నాయకుడైన లెస్లీ గునవర్ధనే భార్య వియ స్నీ గుణవర్ధనే ఒకామె. విప్లవ లంక సమసమాజ పార్టీ నాయకుడైన గునవర్ధనే భార్య కుసుమ గునవర్ధనే మరొకామె. వీరిద్దరి స్థానాలు కూడా ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. శ్రీమతి కుసుమ గునవర్ధనే ఓడిపోయారు. పార్లమెంటులోకూడా సభ్యులు.

ప్రధాని కోలేబలాలా కూడా కన్జర్వేటివ్ నియోజకవర్గంనించి ఎన్నికయ్యారు. ఈయనకు 20,184 ఓట్లు రాగా ఈయనకు ప్రతిస్పర్ధి అయిన టి. బి. కొలంబేకు 13,010 ఓట్లు వచ్చాయి. కోలేబలాలా మొత్తంమీద 7వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు.

బందార నాయకే ప్రకటన

ప్రధాని ప్రతిపక్షనేత బండారునాయకే మాట్లాడుతూ ఐక్యసంఘటన కమ్యూనిస్టుపార్టీ, లంకసమసమాజపార్టీలకూడా సహకరించినందువల్లనే ఈ ఘనవిజయం సాధ్యమైందన్నారు. ఈ ఫలితాలు ప్రజలు ప్రభుత్వంపట్ల ఎంత తీవ్ర అసంతృప్తితో వున్నదీ స్పష్టంచేస్తున్నాయి. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన (మిగతా 2వ పేజీలో)

భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఉత్పత్తులు

- **ఎంసెప్ వ్యాక్సిన్** — ఎంటరోటాక్సిజెనిక్ ఎస్చెరిచియా కోలి వల్ల కలిగే అతిసార వ్యాధి నివారణకు
- **రాబిపూర్ వ్యాక్సిన్** — రేబిస్ వ్యాధి నివారణకు
- **హెపటైటిస్ బి వ్యాక్సిన్** — హెపటైటిస్ బి వ్యాధి నివారణకు
- **టైఫాయిడ్ వ్యాక్సిన్** — టైఫాయిడ్ వ్యాధి నివారణకు
- **టెటానస్ టాక్సాయిడ్** — టెటానస్ వ్యాధి నివారణకు
- **డిఫ్తీరియా టాక్సాయిడ్** — డిఫ్తీరియా వ్యాధి నివారణకు
- **డిటి వ్యాక్సిన్** — డిఫ్తీరియా, టెటానస్ వ్యాధుల నివారణకు
- **డిటిపి వ్యాక్సిన్** — డిఫ్తీరియా, టెటానస్, కోరింత దగ్గు వ్యాధుల నివారణకు
- **ఎంఆర్ వ్యాక్సిన్** — మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు
- **ఎంఎంఆర్ వ్యాక్సిన్** — మీజిల్స్, మంప్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు
- **ఎంఆర్ వి వ్యాక్సిన్** — మీజిల్స్, రుబెల్లా, వేరిసెల్లా వ్యాధుల నివారణకు
- **ఎంఎంఆర్ వి వ్యాక్సిన్** — మీజిల్స్, మంప్స్, రుబెల్లా, వేరిసెల్లా వ్యాధుల నివారణకు
- **ఎంఆర్ వి వ్యాక్సిన్** — మీజిల్స్, రుబెల్లా, వేరిసెల్లా వ్యాధుల నివారణకు
- **ఎంఎంఆర్ వి వ్యాక్సిన్** — మీజిల్స్, మంప్స్, రుబెల్లా, వేరిసెల్లా వ్యాధుల నివారణకు
- **ఎంఆర్ వి వ్యాక్సిన్** — మీజిల్స్, రుబెల్లా, వేరిసెల్లా వ్యాధుల నివారణకు
- **ఎంఎంఆర్ వి వ్యాక్సిన్** — మీజిల్స్, మంప్స్, రుబెల్లా, వేరిసెల్లా వ్యాధుల నివారణకు

ఫిక్షాటన నిషేధం

బొమ్మై, ఏప్రిల్ 4

బొమ్మైలోని ప్రైవేటు ఆసుపత్రులలో ఆత్యవసర శస్త్రచికిత్సలు తప్ప ఇతర శస్త్రచికిత్సలు ఏవీ నిర్వహించరాదని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన ఆసుపత్రులకు ఇచ్చిన లైసెన్సులను రద్దుచేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి హెచ్చరించారు.

విశాలాంధ్ర

ఉగాది సంచిక

రాజకీయ, ఆర్థిక, సాహిత్య విషయాలు, చిన్నారిలోకం, మున్నగు ముచ్చటైన శీర్షికలతో 12—4—56 న వెలువడుతుంది.

రైల్వే సంచిక

ఇండియాలో ప్రప్రథమముగా 103 సంవత్సరాలు బొంబాయినుండి థానాలకు నడిచిన మొదటి రైలు శతాబ్ది సంవత్సరాల్లో ఈ నెల 10 నుండి 16 వరకు ఇండియన్ రైల్వేశాఖ వారోత్సవము జరుపుచున్నది.

ఈ సందర్భంలో 'విశాలాంధ్ర' 16—4—56 న ప్రత్యేక సంచిక వెలువడుతుంది.

— మేనేజరు

1956 ఏప్రిల్ 7 శనివారం
పున్మధనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ
ఏకాదశి ఉ. 6-55
ధనిష్ట ఉ. 8-3

విశాలాంధ్ర

శనివారం 7-4-56

ఎన్నికలు

ఆంధ్ర శాసనసభకు, 1960 లో జరగవలసిన ఎన్నికలను, 1962 వరకూ వాయిదా వేయవలెనని, అలా చేయటం ద్వారా, ఆంధ్ర తెలంగాణాలలో ఒకేసారి ఎన్నికలు జరపటం సాధ్యమౌతుందని, ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు రాష్ట్రాలబిల్లుకు ఒక సవరణ ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనను ప్రతిపక్షం వ్యతిరేకించింది. 'కొత్త రాష్ట్రంలో తెలంగాణా శాసనసభ్యుల జీవితం ఎప్పుడు ప్రారంభమౌతుందో, ఆంధ్ర శాసనసభ్యుల జీవితం కూడా అపుడే ప్రారంభమైనట్లుగా పరిగణించాలి' అని ప్రతిపక్ష సభ్యులైన శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, తెదితెలుగు ఒక సవరణ ప్రతిపాదించారు. ఈ సవరణలపై ఆంధ్ర శాసనసభ్యులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చవలసి ఉంటుంది.

ప్రస్తుత ఆంధ్ర శాసనసభా జీవితం 1960 తో ఆఖరౌతుంది. కనుక 1960 లో ఆంధ్ర ప్రాంతంలో ఎన్నికలు జరగాలి.

కాని ఈ లోగా, ఆంధ్ర-తెలంగాణాలు ఏకమై, నూతన రాష్ట్రం ఏర్పడుతున్నది. భారత దేశమంతటా, తెలంగాణాతో సైతం, 1957 లో, శాసనసభలకు, పార్లమెంటుకు సాధారణ ఎన్నికలు జరుగుతాయి. ఆంధ్రలో సైతం 1957 లో పార్లమెంటుకు ఎన్నికలు జరగవలసి ఉంది. కనుక ఈ సమయంలోనే ఆంధ్ర శాసనసభకు సైతం ఎన్నికలను జరపటం భావ్యం. ఆంధ్ర-తెలంగాణాలలో ఈ విధంగా ఒకేసారి ఎన్నికలు జరగటం ద్వారా, నేడు పరిపాలనా రంగంలో జరుగుతున్న ఏకీకరణ, రాజకీయ రంగానికి కూడా విస్తరించి, ఏక రాష్ట్ర భావన ఆంధ్ర ప్రజలందరిలోను దృఢతరం కాగలదు. ఎలాగో పార్లమెంటుకు ఎన్నికలు జరుగుతున్నాయి కనుక, అదే సమయంలో శాసనసభకు ఎన్నికలు జరపటం ద్వారా, అదనంగా ప్రభుత్వానికి అయ్యే ఖర్చుకూడా స్వల్పంగానే ఉండగలదు.

ఇలా జరగటం ద్వారా, ప్రస్తుత ఆంధ్ర శాసనసభ్యుల పదవీకాలం 5 ఏండ్లు నుండి, మూడేండ్లకు తగ్గిపోవటం అనే ఒక అసౌకర్యం మినహా, వేరు అసౌకర్యాలేవీ ఉండవు.

గోపాలరెడ్డిగారి సవరణ ప్రకారం, ప్రస్తుత ఆంధ్ర శాసనసభ్యుల పదవీకాలం 5 ఏండ్లు నుండి, 7 ఏండ్లకు పొడిగించబడుతుంది. 1962 లో జరిగే సాధారణ ఎన్నికల కాలానికి, అనగా మరొక ఏడేండ్లకుగాని, ఆంధ్ర-తెలంగాణాలలో ఒకేసారి ఎన్నికలు జరగవు. ఏక రాష్ట్ర భావన ఆ మేరకు వాయిదా పడుతుంది.

కర్నూలులో రెండు రోజుల క్రితం ఆంధ్ర-తెలంగాణా కాంగ్రెసు నాయకులు సమావేశమై, నూతనంగా ఏర్పడే రాష్ట్రాన్ని 'కొత్త రాష్ట్రాలు' తెలంగాణాలో చేర్చవలసినదిగా చాలా కోరారు. కాని ఆ మాటలను బట్టి, ఆంధ్ర శాసనసభ్య కాంగ్రెసుపార్టీ 'కొత్తరాష్ట్రం' అనే పేరును వ్యతిరేకించినది, కనుక ముఖ్యమంత్రి ఏ ప్రతిపాదనలో నుండి ఆపూటను ఉపసంహరించుకుంటారని తెలుస్తున్నది. 'కొత్తరాష్ట్రం' అని అనటంద్వారా, ఆంధ్రలో ప్రతి తెలంగాణాలో 1957 లోనే ఎన్నికలు జరపవలసి వస్తుందన్న భయమే ఈ మాట్లకు కారణమని కూడా స్పష్టమౌతున్నది. ఆంధ్రలో ఎన్నికలు 1962 లో జరగవలెననే సవరణను మాత్రం ముఖ్యమంత్రి ప్రతిపాదిస్తారట. తమ శాసనసభా పదవీకాలాన్ని పొడిగించుకోవలెనని కాంగ్రెసు నాయకులు ఎంతగా తాపత్రయపడుతున్నారో, ఈ ఉదాహరణ స్పష్టంగా తెలియజేస్తున్నది.

7 ఏండ్లు వరకు ప్రస్తుత శాసనసభ్యుల పదవీకాలాన్ని పొడిగించటం ప్రజాస్వామ్య వ్యవస్థకే విరుద్ధమైన చర్య. ఆంధ్ర తెలంగాణాలు ఏకమైనా నూతన రాష్ట్రం ఏర్పడుతున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికద్వారా ఆర్థికరంగంలో ప్రధానమైన సంస్కరణలను ప్రవేశపెడతామని కాంగ్రెసు నాయకులు అంటున్నారు. ఇట్టి ప్రధాన రాజకీయ ఘటనలు జరుగుతున్నకాలంలో, శాసనసభ్యులు తమ పదవీకాలాన్ని మరొక రెండేండ్లపాటు పొడిగించుకోవటం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. ఆంధ్ర తెలంగాణాలలో, ఒకేసారి 1957 లో ఎన్నికలు జరగటం, నూతన రాష్ట్రం యొక్క రాజకీయ విశ్వసనీయతకు అత్యవసరం.

శ్రీ డాంగే అస్వస్థత

సంయుక్త మహారాష్ట్ర పరిషత్ కార్యవర్గానికి హాజరయేందుకు బొంబాయి వచ్చిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడైన శ్రీ డాంగేను, అయిదు నెలల క్రితం బొంబాయి ప్రభుత్వం నాటినుండి ఎట్టి విచారణ లేకుండా థానా జిల్లాలో నిర్బంధించి వుంచింది. విమానాశ్రయంలో డిఫైన్ చేసింది. శ్రీడాంగేతోపాటైలలో తీవ్ర అస్వస్థతకు గురైనారని, రక్తపు వాంతులు తగ్గిందని, ఇంత వరకు రెండుసార్లు స్పృహతప్పి పడిపోయినారని నేటి వార్తలు తెలియజేస్తున్నాయి. ఎర్రవాడ సెంట్రలు జైలుకు మార్చవలసిందిగా శ్రీ డాంగే కోరినప్పటికి ప్రభుత్వం పెడచెవిని బట్టింది.

అకారణంగా నిర్బంధించబడిన వయోవృద్ధుడైన శ్రీ డాంగేను, ఆరోగ్యదృష్ట్యా వీనా, తక్షణమే విడుదల చేయటం ప్రభుత్వ ధర్మం. బొంబాయి ప్రభుత్వేతరులలో కాంగ్రెసు నాయకులు జైలు శిక్షల బాధలను స్వయంగా అనుభవించారు. అట్టి కాంగ్రెసు నాయకులు అధికారంలోకి వచ్చిన మీదట, ప్రతిపక్షాలకు చెందిన రాజకీయ ఖైదీల పట్ల నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించటం ఏమాత్రమూ సమర్థనీయంకాదు. ఇప్పుడైనా బొంబాయి ప్రభుత్వం క్రితం ఆంధ్ర-తెలంగాణా కాంగ్రెసు నాయకులు సమావేశమై, నూతనంగా ఏర్పడే రాష్ట్రాన్ని 'కొత్త రాష్ట్రాలు' తెలంగాణాలో చేర్చవలసినదిగా కోరారు. కాని ఆ మాటలను బట్టి, ఆంధ్ర శాసనసభ్య కాంగ్రెసుపార్టీ 'కొత్తరాష్ట్రం' అనే పేరును వ్యతిరేకించినది, కనుక ముఖ్యమంత్రి ఏ ప్రతిపాదనలో నుండి ఆపూటను ఉపసంహరించుకుంటారని తెలుస్తున్నది. 'కొత్తరాష్ట్రం' అని అనటంద్వారా, ఆంధ్రలో ప్రతి తెలంగాణాలో 1957 లోనే ఎన్నికలు జరపవలసి వస్తుందన్న భయమే ఈ మాట్లకు కారణమని కూడా స్పష్టమౌతున్నది. ఆంధ్రలో ఎన్నికలు 1962 లో జరగవలెనని సవరణను మాత్రం ముఖ్యమంత్రి ప్రతిపాదిస్తారట. తమ శాసనసభా పదవీకాలాన్ని పొడిగించుకోవలెనని కాంగ్రెసు నాయకులు ఎంతగా తాపత్రయపడుతున్నారో, ఈ ఉదాహరణ స్పష్టంగా తెలియజేస్తున్నది.

7 ఏండ్లు వరకు ప్రస్తుత శాసనసభ్యుల పదవీకాలాన్ని పొడిగించటం ప్రజాస్వామ్య వ్యవస్థకే విరుద్ధమైన చర్య. ఆంధ్ర తెలంగాణాలు ఏకమైనా నూతన రాష్ట్రం ఏర్పడుతున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికద్వారా ఆర్థికరంగంలో ప్రధానమైన సంస్కరణలను ప్రవేశపెడతామని కాంగ్రెసు నాయకులు అంటున్నారు. ఇట్టి ప్రధాన రాజకీయ ఘటనలు జరుగుతున్నకాలంలో, శాసనసభ్యులు తమ పదవీకాలాన్ని మరొక రెండేండ్లపాటు పొడిగించుకోవటం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. ఆంధ్ర తెలంగాణాలలో, ఒకేసారి 1957 లో ఎన్నికలు జరగటం, నూతన రాష్ట్రం యొక్క రాజకీయ విశ్వసనీయతకు అత్యవసరం.

(శ్రీ) డాంగేను తక్షణమే విడుదలచేసి, ఆరోగ్యాన్ని కోలుకునే అవకాశం కలిగిస్తుందని ఆశిస్తున్నాం.

సిద్ధాంత, ఆచరణలదృష్ట్యా సోవియట్ పార్టీ మహాసభ నిర్ణయాల ప్రాధాన్యత

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

మార్చి 26 వ తేదీనుంచి 31 వ తేదీవరకు మాస్కోలో సమావేశమైన భారతకమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 20 వ మహాసభపై ఈ క్రింది తీర్మానం ఆమోదించింది.

ఆతీర్మానం పూర్తిపాఠం ఇక్కడి పాఠకులకు ఆసక్తి కలిగించవచ్చునన్నాం. ఇది వరలో ప్రకటించినది పి. టి. ఐ. విలేఖరి పంపించిన భాగాలమాత్రమే. (సం.)

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 20 వ మహాసభ కేవలం సోవియట్ ప్రజలకోసమే, దేశదేశాలలోని శ్రామికజనులందరికీ, ప్రపంచశాంతికి మానవాళి కంతకూ ఆధార ప్రాధాన్యంగల ఘటన. ఆ మహాసభ నిర్ణయాలు ప్రతి దేశంలోను గొప్ప ప్రభావాన్ని కలిగించాయి. రాబోయే దశలోని మొత్తం చారిత్రిక గతినైనవాటి ప్రభావం ప్రసరించకమానదు.

శాంతి, స్వాతంత్ర్యాల, ప్రజాతంత్ర సామ్యవాద శక్తులు చారిత్రిక విజయాలు సాధించిన తరుణంలో ఈ మహాసభ సమావేశమైంది; ఆ విజయాలను సాధించటంలోను, సుస్థిరం చేయటంలోను సోవియట్ యూనియన్ అత్యంతకీలకమైన నాయకపాత్రను నిర్వహించింది. అత్యవసరమైన మార్క్సిజం - లెనినిజం ఉపదేశాలను పృథజాత్మకంగా అభివృద్ధి చేస్తూ, ప్రపంచ పరిణామాలపైన కొత్తి వెలుగును వెదజల్లుతూ ఈ 20 వ మహాసభ అన్ని రంగాలలోను శ్రామిక ప్రజలు ఆధికతర విజయాలు సాధించేందుకు వారికి శక్తివంతమైన ఆయుధాలను సమకూర్చిపెట్టింది.

ప్రపంచ వ్యవస్థగా సామ్యవాదం రూపొందింది అన్నది సుస్థిత మైన విజయాలను అది సాధించింది. కష్ట జీవులనూ, అన్నివర్గాలలోని అభ్యుదయకరమైన శక్తులనూ సోషలిస్టు భావాలుబలీయంగా ఆకర్షిస్తున్నాయి. శాంతిని మరింత సుస్థిరం చేసేందుకు సోవియట్ యూనియన్, సైనా ప్రజాబాహుళ్యం, తదితర సామ్యవాద దేశాలు స్థైర్యంగా కొన్నిచర్యలు తీసుకొన్నాయి. నిరంతరం తీవ్రతర మవుతున్న సంఘర్షణతో కూడిన పెట్టుబడిదారి వ్యవస్థ కంటె తనకు విశేషమైన ఆధిక్యత ఉన్నదని సామ్యవాద వ్యవస్థ ఆచరణలో నిరూపించుకొన్నది. బలసమన్వయస్థ, విచ్ఛిత్తిపొందుతున్నది. ఆసియా, ఆఫ్రికాలలోని సువిశాల ప్రాంతాలలో స్వతంత్ర రాజ్యాలు ఆవతరించాయి. భారత దేశం, తదితర పూర్వబలసదేశాలు శాంతి స్వాతంత్ర్యాల పరిరక్షణ కోసం సంకల్పబలిమితో పోరాటం సాగిస్తున్నాయి. గోమలిస్టు దేశాలు అనేక సామలిస్టేతర దేశాలతో కలిసి సువిశాలమైన శాంతిసుండలం ఏర్పడ్డది, సోమలిస్టు ప్రపంచానికి, విముక్తిపొందిన ప్రాచ్య ప్రజలకూ మధ్య ప్రగాఢమైన మవుతున్న స్నేహ, సన్నిహిత సంబంధాలూ, కమ్యూనిస్టుపార్టీలు పటిష్టతరమై, బలస్థైర్యమై తమతమ పతాకాచ్ఛాయలలో అధికాధికంగా ఆశేష ప్రజా సామాన్యాన్ని సమీకరిస్తూండటమూ, శాంతి ఉద్యమం నిరవధికంగా విస్తరిల్లటమూ ఈ వ్యవస్థగా పృష్ఠ చెందుతూండటమూ— వీటన్నిటి మూలంగా ప్రపంచశక్తుల ఎలా బలాబలాలలో ముఖ్యమైన మార్పు వచ్చింది, మరింతగా ముందుకు పోవటానికి గట్టి ప్రాతిపదికను అవి సృష్టించాయి.

నూతన అవకాశాలు

ఈ అపూర్వ పరిణామాల పట్ల పృష్ఠని లక్ష్యం చేయవలసిందిగా అన్ని దేశాలలోని ప్రజలను మహాసభ హెచ్చరించింది. ఆ పరిణామాలు మూలంగా అపారమైన అవకాశాలు ప్రవహిస్తున్నాయని ఆ మహాసభ సమ్మతించింది. ఈ అవకాశాలు వాస్తవరూపం ధరించేలాగా చేసేందుకు తమ శక్తులను సమైక్యపర్చుకొని సుస్థితిరం చేసుకోవలసిందని సోషలిస్టు, ప్రజాతంత్రి, అభ్యుదయకరమైన శక్తులన్నింటికీ ఆ మహాసభ పిలుపు యిచ్చింది.

ప్రపంచంలో ఈ నాడు శాంతి శక్తులు అపారంగా వృద్ధిచెంది బలోపేతంగా రూపొందాయి; దురాక్రమణను నిరోధించటానికి అవసరమైన సామాజిక, రాజకీయశక్తులు మాత్రమేగాక, అందు కవసరమైన సాధనసంపత్తి కూడా ఈనాడున్నది. అందుచేత మనయుగంలో యుద్ధాన్ని నివారించటం సాధ్యమే. యుద్ధం ఇంకొంతకాలం అనివార్యం కారు అన్న విశ్వాసాన్ని శాంతియోధులలో ఈ మహాసభ చేసిన చారిత్రకప్రకటన చేకూర్చుతుంది; ఈ పవిత్రకార్యసాధనకు వారిని మరింతగా ఉత్తేజపరుస్తుంది; శాంతికోసం ప్రపంచ పరివ్యాప్తంగా సాగుతున్న పోరాటం మరింత విస్తరింపజేసి, బలవత్తరమైన పర్యవసానాలకు అది ఆస్కారం కల్పిస్తుంది.

పెట్టుబడిదారీ విధానంపై సామ్యవాదం తన ఆధిక్యతను నిర్దిష్టంగా నిరూపించుకొన్నందు వల్లనూ, సామ్రాజ్య వ్యవస్థ దుర్బలమైనందు వల్లనూ, కార్మికోద్యమం వృద్ధిచెంది, బలవత్తరమైనందు వల్లనూ, కష్టజీవుల హృదయాలలోనూ, అన్ని వర్గాలలోని పురోగామిశక్తులలోను సామ్యవాద భావాలు వృద్ధిచెందినందువల్లనూ అనేక దేశాలలో సామ్యవాదం పైపుకు దారితీసే కొత్త కొత్త మార్గాలు ఏర్పడ్డాయి. ప్రతి దేశంలోను అంతర్యుద్ధం, హింసలతో సామ్యవాద పరివర్తనను ముడిపెట్టవలసిన అవసరం యిప్పుడులేదు. శాంతియుతమైన సామ్యవాద పరివర్తనకు అనేక దేశాలలో అవకాశాలు ఏర్పడ్డాయి.

అన్నిదేశాలలోని కష్టజీవులకు సిద్ధాంత దృష్ట్యా, ఆచరణ రీత్యాకూడా ఈ మూడు కీలక ఎత్తులో ప్రధానమైనది. కమ్యూనిస్టులు హింసను అపేక్షిస్తారంటూ నిందాప్రచారం సాగిస్తున్న సామ్యవాద వ్యతిరేకులపై అది చావుదెబ్బతీస్తుంది. కార్మికోద్యమాన్ని సమైక్యపర్చేందుకు అది సహాయపడుతుంది; సోషలిస్టు పరివర్తనను కోరుతున్న శక్తులన్నింటికి ఒకే త్రాటిపైకి తెచ్చేందుకు అది దోహదంచేస్తుంది.

ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో సాధించిన అమోఘ విజయాలూ, ఆరవపంచవర్ష ప్రణాళికా కాలంలో తీసుకోబడే చర్యలూ సోవియట్ ప్రజలయొక్క సోషలిస్టుప్రపంచంలోని ప్రజలయొక్క జీవన స్థితిగతులను, సాంస్కృతిక స్థాయిలను సత్వరంగా మెరుగుపర్చటం మాత్రమే కాక, మహత్తర అంతర్జాతీయ ప్రాధాన్యాన్ని కలిగియున్నాయి. అనేక సంవత్సరాలపాటు బానిసత్వంలో మ్రగ్గిపోయి, జారుడు శృంఖలాలను యిటీవలనే ఛేదించుకొని, స్వాతంత్ర్యం సంపాదించుకొని, తమ జాతీయ ఆర్థిక విధానాన్ని పునర్నిర్మించుకోవాలని కృషిచేస్తున్న తూర్పు దేశాలకు ప్రత్యేకించి ఆవి ఎంతో ప్రధానమైనవిగా వుంటాయి. ఎలాంటి రాజకీయ పరతులను విధించకుండా సోవియట్ యూనియన్ చిరకాల మిత్రులకి, నిస్వార్థ స్నేహితు సహాయాన్ని వాగ్దానం చేస్తున్నదని ఈ దేశాల ప్రజలు గ్రహిస్తున్నారు. దీని వల్ల వారు సోవియట్ యూనియన్‌కు మరింత సన్నిహితులవుతున్నారు; వారు లేక స్వాతంత్ర్యాన్ని పటిష్టతరం చేసుకోగల్గుతున్నారు, సామ్రాజ్యవాద వలసాధిపతులకు వ్యతిరేకంగా వారు తమ ప్రతిఘటనను బాగాట ఎక్కువచేయగలుగుతున్నారు.

భారత-సోవియట్ మైత్రి

సోవియట్ యూనియన్‌కు, భారత రిపబ్లిక్‌కుమధ్య నెలకొన్న సంబంధాంశాలకు ఎంతో ప్రాధాన్యం వుంది, 20 వ మహాసభ చర్చల సందర్భంలో ఈ సంబంధ బాంధవ్యాలను గురించిన ప్రస్తావన పలుమార్లు వచ్చింది.

భారత-వియత్ సహకారాన్ని పటిష్టపరిచేందుకు తమ వంతు కృషి సాగిస్తామని వీణు నాయకులు మరొకసారి శపథం చేశారు. భారత ప్రజలందరి వాంఛ కూడా అదే. వీరి ఉభయ దేశాల మధ్య ప్రజల మధ్యమైత్రీ సంబంధం మరింతగా పటిష్టపర్చేందుకు భారత కమ్యూనిస్టుపార్టీ కృషిచేస్తూనే వుంటుంది. ఈ ఉమ్మడి వాంఛ భారత ప్రభుత్వ సైదేశిక నీతిలో సదా ప్రతిబింబించేటట్లు కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుంటుంది.

మార్క్సిజం - లెనినిజానికి విరుద్ధమైనట్టి వ్యక్తి పూజ ప్రచారాన్ని నిశితంగా విమర్శించటంద్వారా 20 వ మహాసభ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎనలేని సహాయం చేసింది. సో. వి. స్టాలిన్ జీవితంలోని ఉత్తర దశలో ఈ ఆరాధన తత్వం పెచ్చుపెరిగి, ఆనేక పొరపాట్లకూ, నష్టాలకూ ఎలా దారితీసిందో మహాసభ స్పష్టంచేసింది.

ఈవ్యక్తి ఆరాధనాతిత్వంవల్లపార్టీ యొక్కా, ప్రజలయొక్కా పాత్రను నిర్లక్ష్యం చేశుటం జరిగింది, వారి సృజనాత్మక కృషిని తగ్గించటానికి ఆ ఆరాధనతత్వం దారితీసింది.

పార్టీ కార్యకలాపాలకు సంబంధించి లెనినిస్టు ప్రమాణాల ప్రాధాన్యతను, సమిష్టి నాయకత్వ సూత్రి ప్రాముఖ్యతనూ పకర్కాణించటం ద్వారా మహాసభ పార్టీయొక్కా, ప్రజలయొక్కా సృజనాత్మక కృషిని యినుమడింప చేయటానికి ఎంత గానో తోడ్పడింది.

వ్యక్తిరేకుల దుష్ప్రచారం

కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వానికి సంబంధించిన దీకనుగురించి విమర్శ నాత్మకంగా తిరిగి అంచనా వేసుకోటాన్ని ఆసరాగా తీసుకొని కమ్యూనిజానికి ప్రతికూలమైన శక్తులు ప్రజలలో గందరగోళం వ్యాపింపచేయాలని చూస్తున్నారు, అవిధంగా సోషలిస్టు వ్యవస్థపట్లగల విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. సోవియట్ యూనియన్‌లో సోషలిజాన్ని నిర్మించటంలో స్టాలిన్ పాత్రను 20 వ మహాసభ నిరాకరించిందనీ, ఆయన సాధించిన విజయాలన్నిటినీ తుడిచిపెట్టివేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ వారు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. స్టాలిన్ ప్రతిపక్షాన్నంతకాలమూ వాయ ఆయనను ఆహోర్నిశలు దుమ్మెత్తిపోస్తూ వచ్చారు; ఆలాంటివారే యిప్పుడు సోవియట్ యూనియన్‌పట్ల అపారమైన గౌరవాభిమానాలను, ఉపయోగించుకొన జూస్తున్నారు.

ఈ ప్రయత్నాలు సఫలం కావు. లెనిన్ మరణానంతరం సోవియట్ యూనియన్‌లో సామ్యవాద నిర్మాణం కొరకు సాగిన పోరాటంలో పార్టీకి స్టాలిన్ నాయకత్వం వహించి ఇటు మితవాద పెడమార్గాన్ని అటు అతివాద పెడమార్గాన్ని ఎదిరించాడు. మార్క్సిజం-లెనినిజం యొక్క సిద్ధాంతాన్ని అభివృద్ధిచేసి, మరింత పుష్టికర మొనర్చాడు; హిట్లర్ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఆయన నాయకపాత్ర నిర్వహించాడు. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన అపారమైన సేవలసి, కమ్యూనిస్టు పార్టీలు అభివృద్ధిచెందటానికి సహాయపడ్డాడు. వలస, అర్ధవలస దేశాల ప్రజలకు కామ్రేడ్ స్టాలిన్ ఆస్తమిస్తాడు, జాతీయ విముక్తి పోరాటంలో వారికి ఆయన రచనలు అపారంగా సహాయపడ్డాయి. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం యొక్కా వారి సత్యంలో ఇదంతా కూడా అంతర్భాగమే, ప్రపంచ వలుమూలలా గల కమ్యూనిస్టులను అది సదా ఉత్తేజపరుస్తూనుంటుంది.

20 వ మహాసభకు సంబంధించిన నివేదికలు సిద్ధాంతదృష్ట్యా, ఆచరణ రీత్యా ఎంతో ప్రధానమైనవి.

20 వ మహాసభకు సంబంధించిన నివేదికలను, డాక్యుమెంట్లను క్షుణ్ణంగా అన్యూనం చేసుకులవలసిందని మొత్తం పార్టీ సభ్యుల కందరికీ కేంద్రకమిటీ విజ్ఞప్తి చేస్తోంది; వాటిపై క్షుణ్ణంగా చర్చలు సాగేటట్లు చూడవలసిందిగా పార్టీ కమిటీలను ఆదేశిస్తోంది.

మునిసిపాలిటీగా నరసాపురం మార్పు

ఆంధ్ర గవర్నరు లబ్ధిపొందం

కర్నూలు, ఏప్రిల్ 4

పశ్చిమ గోదావరిజిల్లాలో నరసాపురం పంచాయితీ, గుస్తంబాదు, విప్పమూడిపల్లి ప్రాంతాన్ని "నరసాపురం" పేరుతో మునిసిపాలిటీగా ఏర్పాటు చేయాలని తాను అభిప్రాయపడుచున్నట్లు ఆంధ్ర గవర్నరు ప్రకటించారు.

ఆ ప్రాంతాలలోని వారి అభిప్రాయాలు ఇంకను ఆకర్షణపూర్వకంగా, ప్రజాపయోగంగా ఆంధ్రప్రభుత్వ ఆరోగ్య, స్థానిక పరిపాలనశాఖ కార్యదర్శి తెలియజేసినట్లు గవర్నరు వెల్లడించారు.

గోదావరి డెల్టాలో పంటకు నీటిసరఫరా

ఏప్రిల్ 25 వరకు అవసరమని

శ్రీ గంజి నాగేశ్వరరావు విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 5

గోదావరి డెల్టాలో ఏప్రిల్ 25 వరకు కాలువలకు నీరు వదలాలని శ్రీ గంజి నాగేశ్వరరావుగారు ఈ వేళ శాసనసభలో విజ్ఞప్తి చేశారు.

డెల్టాలో ఏప్రిల్ 15 కే కాలువలు కట్టివేయ వలసిరాని, ఇందువల్ల నష్టం జరుగుతుందని శ్రీ నాగేశ్వరరావు గారు అన్నారు. మే 15 వ తేదీకి మరల కాలువలకు నీరు వదలాలని కోరారు.

(వి. వి.)

వ్యవసాయ సరకుల కొనుగోలు పన్ను బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

పట్టణాలైనా, బియ్యంపైనా రెండుసార్లు పన్ను విధించకుండా బిల్లుకు ప్రభుత్వ సవరణ

కర్నూలు, ఏప్రిల్ 6

వ్యవసాయసరకులపై కొనుగోలుపన్ను విధించే బిల్లుకు నేడు ఆంధ్రశాసనసభ ఆమోదం తెల్పింది. ఒకసారి కొనుగోలుపన్ను విధించిన వట్టణాలను బియ్యంగా మార్చినపుడు రెండవసారి బియ్యంపైన కొనుగోలుపన్ను విధించకూడదని ప్రభుత్వం ప్రతిపాదించిన నవరణనుకూడా శాసనసభ అంగీకరించింది.

ఒకసారి కొనుగోలు పన్ను విధించిన వట్టణాలను బియ్యంగా మార్చినపుడు ఆట్టి బియ్యంపైన తిరిగి కొనుగోలు పన్ను విధించకూడదని బిల్లులో స్పష్టంగా పేర్కొనాలని ప్రభుత్వ పవన సందర్భంలో జరిగిన చర్చలో ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారూ, కాంగ్రెసు పక్షసభ్యులు శ్రీ తెన్నేటి జాలయ్యగారూ కోరారు.

ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు పాతబిల్లుపైచర్చకు జవాబిస్తూ ఈకొత్త పన్నులవలన సుమారు కోటి రూపాయలు ఆదాయం రాగలదని ప్రభుత్వం అంచనా వేస్తున్నదన్నారు. పరిస్థితులు బాగా వుంటే కొండుకొన్నిచోటకూ ఆదాయం రాగలదని ఆనుకుంటున్నామన్నారు. ఇది చాల ప్రధానమైన పన్నుల బిల్లు బిల్లులలో సూచించిన ఇతర పన్నులన్నిటికంటే యీ బిల్లులోని పన్నుల వలన ఎక్కువ ఆదాయం వస్తుంది. జాలయ్యగారు, తదితర సభ్యులు పన్నును కిట్టుబాటుగా వసూలు చేయడానికి యేర్పాట్లు జరగాలనికోరారు. పన్నును కట్టుబాటుగా వసూలు చేయడానికి సహకరిస్తాం. కొంగరవారికి నచ్చినట్లు చేస్తాం. మైసూరులోలాగా ఒకసారి కొనుగోలుపన్ను విధించి, మరల బియ్యంపైన పన్ను విధించకుండా బిల్లుకు ప్రభుత్వ సవరణ

పట్టణాలైనా, బియ్యంపైనా రెండుసార్లు పన్ను విధించకుండా బిల్లుకు ప్రభుత్వ సవరణ

కర్నూలు, ఏప్రిల్ 6

వ్యవసాయసరకులపై కొనుగోలుపన్ను విధించే బిల్లుకు నేడు ఆంధ్రశాసనసభ ఆమోదం తెల్పింది. ఒకసారి కొనుగోలుపన్ను విధించిన వట్టణాలను బియ్యంగా మార్చినపుడు రెండవసారి బియ్యంపైన కొనుగోలుపన్ను విధించకూడదని ప్రభుత్వం ప్రతిపాదించిన నవరణనుకూడా శాసనసభ అంగీకరించింది.

ఒకసారి కొనుగోలు పన్ను విధించిన వట్టణాలను బియ్యంగా మార్చినపుడు ఆట్టి బియ్యంపైన తిరిగి కొనుగోలు పన్ను విధించకూడదని బిల్లులో స్పష్టంగా పేర్కొనాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారూ, కాంగ్రెసు పక్షసభ్యులు శ్రీ తెన్నేటి జాలయ్యగారూ కోరారు.

ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు పాతబిల్లుపైచర్చకు జవాబిస్తూ ఈకొత్త పన్నులవలన సుమారు కోటి రూపాయలు ఆదాయం రాగలదని ప్రభుత్వం అంచనా వేస్తున్నదన్నారు. పరిస్థితులు బాగా వుంటే కొండుకొన్నిచోటకూ ఆదాయం రాగలదని ఆనుకుంటున్నామన్నారు. ఇది చాల ప్రధానమైన పన్నుల బిల్లు బిల్లులలో సూచించిన ఇతర పన్నులన్నిటికంటే యీ బిల్లులోని పన్నుల వలన ఎక్కువ ఆదాయం వస్తుంది. జాలయ్యగారు, తదితర సభ్యులు పన్నును కిట్టుబాటుగా వసూలు చేయడానికి యేర్పాట్లు జరగాలనికోరారు. పన్నును కట్టుబాటుగా వసూలు చేయడానికి సహకరిస్తాం. కొంగరవారికి నచ్చినట్లు చేస్తాం. మైసూరులోలాగా ఒకసారి కొనుగోలుపన్ను విధించి, మరల బియ్యంపైన పన్ను విధించకుండా బిల్లుకు ప్రభుత్వ సవరణ

పట్టణాలైనా, బియ్యంపైనా రెండుసార్లు పన్ను విధించకుండా బిల్లుకు ప్రభుత్వ సవరణ

కర్నూలు, ఏప్రిల్ 6

వ్యవసాయసరకులపై కొనుగోలుపన్ను విధించే బిల్లుకు నేడు ఆంధ్రశాసనసభ ఆమోదం తెల్పింది. ఒకసారి కొనుగోలుపన్ను విధించిన వట్టణాలను బియ్యంగా మార్చినపుడు రెండవసారి బియ్యంపైన కొనుగోలుపన్ను విధించకూడదని ప్రభుత్వం ప్రతిపాదించిన నవరణనుకూడా శాసనసభ అంగీకరించింది.

ఒకసారి కొనుగోలు పన్ను విధించిన వట్టణాలను బియ్యంగా మార్చినపుడు ఆట్టి బియ్యంపైన తిరిగి కొనుగోలు పన్ను విధించకూడదని బిల్లులో స్పష్టంగా పేర్కొనాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారూ, కాంగ్రెసు పక్షసభ్యులు శ్రీ తెన్నేటి జాలయ్యగారూ కోరారు.

ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు పాతబిల్లుపైచర్చకు జవాబిస్తూ ఈకొత్త పన్నులవలన సుమారు కోటి రూపాయలు ఆదాయం రాగలదని ప్రభుత్వం అంచనా వేస్తున్నదన్నారు. పరిస్థితులు బాగా వుంటే కొండుకొన్నిచోటకూ ఆదాయం రాగలదని ఆనుకుంటున్నామన్నారు. ఇది చాల ప్రధానమైన పన్నుల బిల్లు బిల్లులలో సూచించిన ఇతర పన్నులన్నిటికంటే యీ బిల్లులోని పన్నుల వలన ఎక్కువ ఆదాయం వస్తుంది. జాలయ్యగారు, తదితర సభ్యులు పన్నును కిట్టుబాటుగా వసూలు చేయడానికి యేర్పాట్లు జరగాలనికోరారు. పన్నును కట్టుబాటుగా వసూలు చేయడానికి సహకరిస్తాం. కొంగరవారికి నచ్చినట్లు చేస్తాం. మైసూరులోలాగా ఒకసారి కొనుగోలుపన్ను విధించి, మరల బియ్యంపైన పన్ను విధించకుండా బిల్లుకు ప్రభుత్వ సవరణ

భారత దేశంలో మరొక నౌకా నిర్మాణ కేంద్రం

స్థాపించాలని లోక్‌సభలో కాంగ్రెసు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

లోక్‌సభలో నేడు ఉత్పత్తిశాఖ వద్దమీద చర్చ జరిగినప్పుడు భారతదేశంలో మరొక నౌకా నిర్మాణ కేంద్రాన్ని స్థాపించాలని ఇద్దరు కాంగ్రెసు సభ్యులు సూచించారు.

రక్షణశాఖకు స్వంత నౌకాకేంద్రం లనూ సాకల్యంగా ఆలోచించినమీద వుండాలని శ్రీ రఘుసింగ్ అన్నారు. ఇప్పుకు మన యు

తిమ్మాపురం బంజరు భూమి సాగుచేసుకే యిప్పించాలని విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 4

కాసన సభ్యులు శ్రీ ఎం. నాగేశ్వరరావుగారు నిన్న ఇక్కడ వ్యవసాయశాఖామంత్రి శ్రీ బులుసు సాంబమూర్తిగారిని కలుసుకుని ఒక మెమొరాండం సమర్పించారు. కంభంతాలూకా తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎక్కల వెంకటస్వామి అనే పాకిజనుడు 1946లో జిల్లా కలక్టరు ఆఫీసు ద్వారా నుమారు పాంచి 6 ఎకరముల పారిట్టుబండును సంపాదించాడు. మునకు 30 మూలచొ॥ భూమి పన్ను చెల్లిస్తూ 49 వరకు సాగు చేశాడు. ఒక పారెస్టు గార్డు ఆ భూమిస్వామ్యం తీసుకొని తిరిగి యివ్వలేదు. భూమిస్వామ్యం లేదనే కారణంగా ప్రభుత్వం 1950 నుండి సాగుచేయకుండా అభ్యంతర పెడుతూంది. తిరిగి ఆ భూమిస్వామ్యాన్ని పునఃపరిశీలించి తనకు పట్టాయిచ్చాలని సైమెమోరాండంలో వేళ్కొన్నారు.

మంత్రిగారు సమాధానము చెప్తూ యీ విషయము దర్యాప్తు చేసి తగుచర్య తీసుకుంటామని తెలియజేశారు.

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 6

(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం ధరలు

మేలిమి పాళా	105	0 0
మూసా	104	8 0
నవరసు	67	8 0
బెండి 100 తులములు	182	0 0
1 తులము	1	13 6

ధాన్యం ధరలు

24 నెంబరు	24	0 0
వంకసన్నాలు	22	8 0
12 నెంబరు	22	0 0
అక్కుర్లు	22	0 0
కనుము	21	12 0
కొబ్బామిడి	21	12 0

విత్తనం ధరలు

24 నెంబరు	56	0 0
వంకసన్నాలు	52	8 0
12 నెంబరు	51	0 0
అక్కుర్లు	51	0 0
కనుము	50	8 0
కొబ్బామిడి	50	8 0

అపరాల ధరలు

మినుములు 240 పౌనులు	55	0 0
కందులు	84	8 0
వల్ల పెసలు (మాగాణి) 40/-	42	0 0
పచ్చ పెసలు 280 పౌ॥	43	8 0
పచ్చ పెసలు (మెట్టవి)	42	0 0
సెనగలు (దేశవాళీ)	87	0 0
సెనగలు (పంజాబు)	83	0 0
ధనియాలు 90 పౌనులు	32	8 0
ఉలవలు	32	0 0
ఆముదాలు	38	0 0
పంచదార (ఉయ్యూరు)	90	5 9
బెల్లం మణుగు 8 10 0	4	6 0
మిర్చి (సైజాం) ,, 18/-	24	0 0
మిర్చి దేశవాళీ ,, 26/-	27	0 0
పీరుల్లి ,, 1 8 0	1	4 0
కెల్లంపల్లి ,,	6	12 0
చింతపండు (మణుగు) 8-12-0	6	8 0
నువ్వుల నూనె (మణుగు)	21	0 0
కొబ్బరినూనె డబ్బా	25	12 0
కేరసిన్ పప్పు 177 పౌ॥	56/-	57/-12
,, నూనె మణుగు	15	14 0
,, కేక్ 160 పౌ॥	14	0 0
,, మడ్డిపిండి 160 పౌ॥	16	0 0
కొబ్బరికాయలు 1,000	130	0 0
పసుపు పుట్టి 180/-	240	0 0
సంచులు 100	104	0 0
,, ఫార్వర్డు	99	0 0

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలు

కర్నూలు, విజయనగరం కేంద్రాలలో మేర్పాటు

గుంటూరు, ఏప్రిల్ 4

ఆంధ్ర ప్రభుత్వ టెక్నికల్ పరీక్షల కమిషనర్ కార్యాలయంనుండి క్రింది సమాచారం తెలియజేస్తున్నారు.

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలు 1956 ఏప్రిల్ మాసంలో కర్నూలు, విజయనగరం కేంద్రాలలో మేర్పాటు చేయబడతాయి.

కర్నూలు గవర్నమెంటు ట్రైనింగు కాలేజీలోనీ, విజయనగరం సంతపేటలో బి. పి. యస్, మరియు సైన్సుగ్రూపులలోను యీ పరీక్షలు జరుగుతాయి.

కాకపోతే వివరాలకు పైన పేర్కొన్న కేంద్రాలకు వ్రాసి విచారాలు తెలుసుకోవచ్చు.

వెలగలేరులో స్త్రీలపై అత్యాచారం

ముండగుల అరెస్టు

వెలగలేరు, ఏప్రిల్ 3

పశ్చిమ గోదావరి జిల్లా వెలగలేరులో మేడపాటి సత్తిరెడ్డిగారి తోటలుంపైన అత్యాచారాలు జరిపినారనే నేరంక్రింద ఈ నెల మొదటి తేదీన కొప్పూరి విశ్వనాథరెడ్డి, జగన్నాథరెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీరామరెడ్డి, సత్తికొండారెడ్డి, సత్తిరాఘవకృష్ణారెడ్డి మొదలైన ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. ఈసందర్భంలో గ్రామంలోనున్న అయిదు గురు స్త్రీలనుకూడా విచారణ చేసినారు.

మద్రాసు శాసనసభ కాంగ్రెసు పార్టీనుండి రాజాజీ రాజీనామా

మద్రాసు, ఏప్రిల్ 5

మద్రాసు శాసనసభ కాంగ్రెసు పార్టీనుండి రాజాజీ రాజీనామా యిచ్చారని తెలిసింది. కిందటి నెల 24వ తేదీనే వీరు తమ రాజీనామా లేఖను శ్రీ కామరాజ నాడారుకు పంపారని శాసనసభ కాంగ్రెసుపార్టీ ఉద్యోగి తెలిపారు.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో వీరు నామినేటెడ్ సభ్యులు. వీరి సభ్యత్వంగడువు ఈనెల 20 తేదీతో పూర్తి అవుతుంది.

జనవరి మొదటి తేదీనుండే తాను రాజీనామా ఇచ్చినట్లుగా భావించవలసిందిగా కూడా రాజాజీ కోరారని ఆ ఉద్యోగి తెలిపారు.

ఇలా రాజీనామాఇవ్వడం రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లుపట్ల నిరసన సూచకంగానా అని విలేఖరులు ప్రశ్నించగా రాజాజీ తన జాబులో రాజీనామాకు కారణాలేమీ తెలపలేదని, తనరాజీనామాను స్వీకరించవలసిందనే బక్కపంక్తిమాత్రమే అందులో ఉన్నదని ఆయన తెలిపారు.

బుద్ధుని జీవితంపై మహారాష్ట్ర గ్రంథం

అన్ని భాషల్లోకీ అనువాదానికి సాహిత్య అకాడమీ సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

బుద్ధుని జీవితంమీద శ్రీ ధర్మానంద కోశాంబీ రచించిన "భగవాన్ బుద్ధ" అనే మహారాష్ట్ర గ్రంథాన్ని బుద్ధజయంతి పండర్భంలో ప్రధాన భారత భాషలన్నింటిలోకీ అనువదించి ప్రచురించడానికి సాహిత్య అకాడమీ వారు సంకల్పించారు.

దాశరథి కావ్యద్వయం

మహాంధ్రోదయం

88 పేజీలు వెల 1—8—0

మహాబోధి

56 పేజీలు వెల 1—0—0

(పోస్టేజి అదనం)

ప్రతులకు

విశాలాంధ్ర ప్రచురణాలయం

బకింగ్‌హామ్‌పేట పోస్టు - - విజయవాడ - 2

మరియు

పీపుల్స్ బుక్ హౌస్

నిజాంషాహిరోడ్డు - - హైదరాబాద్

పాల్వంచ తాలూకా ప్రభుత్వ ఆఫీసులు

కొత్తగూడెం తరలించాలని విజ్ఞప్తి

దమ్మపేట, ఏప్రిల్ 3

ఖమ్మంజిల్లా పాల్వంచ తాలూకా ప్రజలకు అందుబాటులోలేకపోవటమే గాక అన్నపానాలకు దొరకని అడవిలోంచి పీటిని కొత్తగూడెం తరలించాలిన అవసరం వివరిస్తూ తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వేర్కోళ్ళు చెన్నారెడ్డిగారిలా ప్రకటిస్తున్నాను.

పాల్వంచ గ్రామంలో తహశీలు ఆఫీసు, ఫారెస్టు డివిజనల్ ఆఫీసు, మున్సిఫ్‌కోర్టులను ప్రభుత్వం పెట్టింది.

ఈ ప్రాంతాలనుండి ప్రస్తుతం పాల్వంచకు చేయకోవాలంటే సుమారు 80 మైళ్ళు బస్సుమీద మట్టిదెబ్బలతిరి. ఇంతి శ్రమపడి కచేరీ పనులవల్ల పాల్వంచలో వుండేందుకు అనువైన వసతులుకూడా లేవు. సరైన భోజన హోటలంటూ కూడా లేదు. కనీసం కాఫీ అయినా దొరకదు. వీటన్నిటి దృష్ట్యా మిగిలిన రెండు ఆఫీసులూ కొత్తగూడెంతరలించటంచాలఅవసరం.

ప్రభుత్వం ఇటీవల మున్సిఫ్ కోర్టును పాల్వంచకు 7 మైళ్ళలోనున్న కొత్తగూడెం పట్టణానికి తరలించింది. ప్రజల సౌకర్యం దృష్ట్యా ఇది హర్షించదగిన విషయం. కొత్తగూడెం పారిశ్రామిక కేంద్రం. 50 వేల వైచిలుకు జనాభాగలపట్టణం. ట్రైన్, బస్సు సౌకర్యంగల ప్రదేశం. అంచేత మున్సిఫ్‌కోర్టుతోపాటు తహశీలు ఆఫీసును, ఫారెస్టు డివిజనల్ ఆఫీసును ఇన్నిటికి తరలించటంవల్ల ప్రస్తుతం ప్రజలు పడ్తున్న ఇబ్బంది తీరగలదు.

రవాణా సౌకర్యాలు

తాలూకా మొత్తంలో దమ్మపేట - తల్లాడ - కొత్తగూడెంరోడ్డొకటి మినహాయిస్తే సరైన రహదారి సౌకర్యాలంటూ లేవు. దమ్మపేట నుండి పాల్వంచ రోడ్డువరకు వేయబడిన 36 మైళ్ళ మట్టి రోడ్డును కాంక్రీట్ చేసే ఉద్దేశంకూడా ప్రభుత్వానికి లేనట్లు తోస్తున్నది. ఈ రోడ్డు నిర్మాణంవల్ల ప్రస్తుతం పాల్వంచ చేరుకునేందుకు చుట్టు బెట్టున్న 80 మైళ్ళు తిరగాల్సిన పని ఉండదు.

ఆదేవిధంగా అశ్వారావుపేట నుండి వినాయకపురంమీదుగా భద్రాచలం రోడ్డువరకు, ఆచ్చటినుండి బూరుగుపాడు వరకు మరో రోడ్డునుకూడా నిర్మించటం అత్యంత ఆవసరం. ఈ రెండిటినీ జిల్లా డెవలప్‌మెంట్ స్కీములో చేర్చాలని కోరుతున్నాను.

తణుకు తాలూకాలో పంచాయితీ ఎన్నికలు

నామినేషన్లకు వ్యవధిఇవ్వాలని విజ్ఞప్తి

తణుకు, ఏప్రిల్ 3

తణుకు తాలూకా రైతుసంఘం కార్యదర్శి శ్రీ కోటిపల్లి అప్పన్నగారిలా ప్రకటిస్తున్నారు:

ప్రభుత్వం మేజరు పంచాయితీ ఎన్నికలు పూర్తిచేసే కార్యక్రమంలో పడినది. కాని నామినేషన్లు, ఎన్నికల తేదీలను నిర్ణయించడంలో కాలవ్యవధి తక్కువగానూ, హడావుడిగానూ నిర్ణయించి యున్నట్లు తెలుస్తోంది.

తణుకు తాలూకాలో 8 మేజరు పంచాయితీ లున్నాయి. ఏప్రిల్ నెలలో నాగ్గింటికి, మే నెలలో నాగ్గింటికి ఎన్నికలు పూర్తిచేయాలని లోకల్ పంచాయితీ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు ప్రభుత్వానికి రిక మండ్ చేసినట్లు తెలుస్తోంది. తణుకు, వేల్పూరు, దువ్వ ఖండవల్లి గ్రామాల ఎన్నికలు ఈ నెలాఖరునకు పూర్తిచేయాలని కూడా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాని యీ గ్రామాలలో యింతవరకు ఈ విషయం గురించి నోటీసులు కట్టలేదు. దాటాత్తుగా ప్రకటించి నామినేషన్లకు వ్యవధి తక్కువవున్నచో ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులకు, పాల్గొనే చాల యిబ్బందికి కలుగును కాన తగిన వ్యవధి యిచ్చి, కనీసం నోటీసు ప్రకటించిన 15 రోజుల అనంతరం నామినేషన్లు తీసుకునేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుచున్నాను. కృతవధికొరకు పార్టీభేదములులేకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలసిందిగా అన్ని పార్టీలవారిని కోరుచున్నాను.

మధిర తాలూకాలో పంచాయితీ ఎన్నికలు

నామినేషన్లు దాఖలుచేసే తుదిగడువు ఈ నెల 14వ తేదీ

మధిర, ఏప్రిల్ 2

ఖమ్మంజిల్లా మధిర తాలూకాలో నూతనంగా ఈ సంవత్సరం స్థాపించనున్న 37 పంచాయితీబోర్డులకు ఈ నెల 14వ తేదీని నామినేషన్లు దాఖలు చేసేందుకు తుదిగడువుగా నిర్ణయించబడింది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉదయం గం 8 ల నుంచి మధ్యాహ్నం గం 1 వరకు మధిర తహశీలు ఆఫీసులో దాఖలు చేయాలి. 14వ తేదీ సాయంత్రం గం 3 లకు స్క్రూటినీ జరుగుతుంది. ఉపసంహరించుకోగోరు అభ్యర్థులు 17వ తేదీ సాయంత్రం గం 3 లలోగా ఉపసంహరించుకోవాలి. ఉపసంహరణల అనంతరం మిగిలిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు అదేరోజు జరుగుతుంది.

ఆయా పంచాయితీ బోర్డులకు ఎన్నికలు జరిగే తేదీలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

మే 1. బోనకర్లు, చిరునోముల, ముష్టికుంట్ల.

మే 8. రావినూతల, పెదబీరవల్లి, లక్ష్మీపురం.

మే 5. మోటుపల్లి, కలకోట, రెబ్బవరం, గొల్లపూడి.

మే 8. మల్లారం, అన్నారుగూడెం, బిల్లుపహాడ్, మిట్టపల్లి.

మే 11. పినపాక, కుర్నపల్లి, తాళ్ళూరు.

మే 14. చెన్నూరు, కోయకొండి, పెదకోయకొండి.

మే 16. చంద్రుపట్ల, ఎర్రబోయినపల్లి, పేరువంచ.

మే 18. కుప్పెనకుంట్ల, కర్రిగూడెం, తాళ్ళపేట.

మే 21 మండాలపాడు, లంకపల్లి.

మే 23. కిష్టారం, అయ్యగారిపేట, కాకర్లపల్లి.

మే 25. తుంబూరు, రేజర్ల.

మే 30. కుంచపర్తి, అడవిన్నపాడు, కొండుకట్లమల్లేల.

మే 31. వెన్నచేడు.

జామీనుపై దేవరూపుల కమ్యూనిస్టు కార్యకర్తల విడుదల

జనగామ, ఏప్రిల్ 2

జనగామ తాలూకా దేవరూపుల కమ్యూనిస్టు కార్యకర్తలు 14 మందిరు 500/-ల జామీనుపై విడుదలచేయబడ్డారు. (వి. వి.)

గతసంవత్సరం ఏప్రిల్‌లో చేసుకొన్న స్నేహ ఒడంబడికను భారత - ఈజిప్టు దేశాలు మరల పునరుద్ధరించుకొన్నాయి.

సభలు సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర పంచాయితీల యూనియన్ కార్యవర్గ సమావేశం ఈనెల 21, 22 తేదీల్లో రాజమండ్రి పట్టణంలో జరుగుతుంది.

♦ ♦ ♦

కృష్ణాజిల్లా దివితాలూకా మహిళా సంఘం ద్వితీయ మహాసభ ఈనెల 15 తేదీ పుదయంనుంచి కోనూరు శివారు వరసింహపురం గ్రామంలో ప్రారంభమవుతుంది.

♦ ♦ ♦

గుంటూరుజిల్లా సీల్మన్ టాకీస్ ఎంప్లాయీస్ యూనియన్ తృతీయ వార్షిక జనరల్ బాడీ సమావేశం ఈనెల 16వ తేదీన గుంటూరులోని కన్యకాపరమేశ్వరి సత్రంలో జరుగుతుంది.

♦ ♦ ♦

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం మార్కెట్‌యార్డ్ ప్రారంభించనున్న పంపుల ఆస్పత్రికి డిప్యూటీ కలక్టరు శ్రీ ఉమాపతి ఈనెల 21వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

సుసమైన ధరలకు సూలు సరఫరా చేయాలి

ఉరవకొండ సభలో ప్రముఖుల డిమాండ్

ఉరవకొండ, ఏప్రిల్ 4

ఉరవకొండ పట్టణానికి చేనేత సంఘం వారి యూనిఫాంవస్త్రం ఇటీవల ఇక్కడ జరిగిన బహిరంగసభకు సంబంధించి బకాయిలు యింకావున్నాయని చెప్పబడింది. పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ బి. బసప్పగారు అధ్యక్షత వహించారు. సభ్యులు చేనేత ఉద్యమపు నిర్మాణావశ్యకతను వివరిస్తూ శాసనసభ్యులు శ్రీ పుల్సల సత్యనారాయణగారు ఉపన్యసించారు.

సభ్యకాంగ్రెసుపార్టీ 1955 ఎన్నికల ప్రణాళికలో చీరలు, ధోవతుల రిజర్వు, సరసమైన ధరలకు నూలు సప్లయిలను గురించి ఇచ్చిన వాగ్దానాలు ఏవిధంగా అడవిగాచిన వెన్నెలగా ఉండిపోయాయో, వాటిని అమలు చేయించుకోవడానికి రాజకీయ ధోరణిలో ఉద్యమించవలసిన అవసరాన్ని వివరిస్తూ శ్రీ లంకా చిన్నరావుపంతులుగారు ఉపన్యసించారు.

బహిరంగసభకు పూర్వం మధ్యాహ్నము శ్రీ రామలింగ బేజేశ్వరీ దేవాలయంలో చేనేతవారి ప్రత్యేక సమావేశం జరిగింది. వివిధరాజకీయపక్షాలకు చెందిన సుమారు వందమంది చేనేత వారు ఈ సమావేశానికి హాజరైనారు. సరసమైన ధరలకు నూలు సరఫరా చేయాలని కోరారు.

యాడికిలో

తాడిపత్రి తాలూకా యాడికి చేనేత సంఘంవారి యూనిఫాం వస్త్రం ఇటీవల జరిగిన బహిరంగసభకు శ్రీ గద్దం నాగప్పగారు అధ్యక్షత వహించారు. చేనేతవారి సమస్యలను, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో లోపాలను వివరిస్తూ శాసనసభ్యులు శ్రీ పుల్సల సత్యనారాయణగారు ఉపన్యసించారు.

కమ్యూనిస్టు పార్టీ నుండి తొలగింపు

కోవూరుతాలూకా కమ్యూనిస్టు కమిటీ ప్రకటన

కోవూరు, ఏప్రిల్ 4

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ యీక్రింది ప్రకటన చేస్తోంది.

శ్రీ కొల్లుకుదురు వెంకటరెడ్డి చాలా కాలంగా కమ్యూనిస్టు సభ్యుడుగావుంటూ తాలూకా కమిటీ నిర్ణయాలను అనేకసార్లు ఉల్లంఘించాడు. ఇటీవల పార్టీ వ్యతిరేకులతో చేరి పార్టీపై దుష్ప్రచారానికి పూనుకున్నాడు. తాలూకా కమిటీ ఇటీవల సమావేశమై శ్రీ కొల్లుకుదురు వెంకటరెడ్డిని పార్టీనుండితొలగించడం జరిగింది.

♦ ♦ ♦

ఢిల్లీలో జాతీయ కర్షక సమ్మేళనానికి హాజరైన వెయ్యిమంది ప్రతినిధులకు రాష్ట్రపతి విందుచేశారు.

నంద్యాలలో కళాశాల స్థాపనకు తగుచర్యలు

గైరొన్నాలి

పురపాలక సంఘం విజ్ఞప్తి

నంద్యాల, ఏప్రిల్ 2

నంద్యాల పురపాలకసంఘ సాధారణ సమావేశము మొన్న ఉదయం పొన్నిలుహోలులో వైస్ చైర్మన్ గారి అధ్యక్షతన జరిగి వివిధ తీర్మానాలు గావించింది. వాటిలో ప్రధానమైనవి:

ప్రభుత్వంతో కలసి మున్సిపాలిటీలు 4, 5, ఫారములకు కామన్ పరీక్షలు జరుపుకోటానికి ఆమోదించారు.

నంద్యాలలో సర్వే చేసి చాలా మంది స్వంతగ్రామాలకు వెళ్ళిపోయినందున ఖాళీలను ఆక్రమణమని నిర్ణయించి నోటీసులు యిచ్చి యున్నారు. ఆట్టి స్థలములని నిరూపించేవారి కాగ్రహమును చూచి న్యాయమైనవారికి పుచ్చితెముగా అసైనుమెంటు చేయుటకునూ, ఆక్రమణకాని ఆక్రమణ స్థలములకు కొంత పరిహారము పుచ్చుకొని అసైను చేయునట్లును సిఫారసుచేయుటకు చైర్మన్, వైస్ చైర్మన్ జనాబ్ నబీ రసూల్, దస్తగిరిసాహెబు, బాలిశెట్టి ఎ.నాగభూషణం శెట్టి, మద్దలేటి, నాగిశెట్టి గార్లతో కూడిన కమిటీని వేస్తూ తీర్మానించారు.

ఈ కమిటీ 1-4-56 నుంచి తన పనిని ప్రారంభించి 2 నెల్లలో మొత్తం ఆక్రమణల విషయం పరిశీలించి జిల్లా కలక్టరుకు, కౌన్సిలుకు రిపోర్టు చేయాలని కూడా తీర్మానించారు.

నంద్యాలలో ప్రస్తుతమ్ముంటున్న జిల్లా మేజస్ట్రేటుకోర్టు స్థానే అడిషనల్ డిస్ట్రిక్టు అండ్ సెషన్సు జడ్జి కోర్టును 1-4-56 నుండినంద్యాలలోనే ఏర్పాటు చేయాలని, కర్నూలు మార్చిన యెడల నంద్యాల తూర్పు తాలూకా ప్రజలకు చాలా ఆసౌకర్యమగునని ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించారు.

నంద్యాలలో కళాశాల స్థాపించుటకు గల అవకాశాలను గురించి తెలియజేయుమని డి.ఇ.ఓ. పంపినఉత్తరాన్ని చర్చించి కళాశాల నిర్మాణానికి తగుచర్యలు తీసుకోవలయునని తీర్మానించారు. ప్రస్తుత మున్న హైస్కూలు ఆటస్థలములో బస్టాండ్, హోటలు, అంగళ్లు మొదలగు నవి ఏర్పరచుటకు అవుట్సును తయారు చేయాలని కూడా తీర్మానించారు.

పోషలిస్టు రివల్యూషనరీపార్టీ మహాసభ

తొమ్మిదవ తేదీని క్విలన్‌లో

క్విలన్, ఏప్రిల్ 5

భారత రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆరవ మహాసభ ఈ నెల తొమ్మిదవ తేదీని క్విలన్‌లో ప్రారంభమవుతుంది. దేశం అంతటినుండి నాలుగు వందలకుపైగా ప్రతినిధులు వస్తారని అనుకుంటున్నారు.

బుడమేరు రిజర్వాయరు పథకం

విజయవాడ, ఏప్రిల్ 4

ఆంధ్రరాష్ట్ర సోషల్ సమ్మేళన్ కార్యకర్తల సభ్యులు శ్రీ దరిభూసు వీరయ్యగారు యిలా ప్రకటిస్తున్నారు.

తెలుగు ఆక్షరాలకు సైగా సారవంతమైన పంటలనుముంచి కోట్లు కొలది రూపాయల విలువచేసే పంట లకు నష్టం కల్గిస్తున్న బుడమేరుపొంగు నుండి రక్షణ కల్పించబడాలని ఆ ప్రాంత రైతాంగమంతా ఎన్నో సంవత్సరాల నుండి ఆందోళన జరిపిన ఫలితంగా బుడమేరు ముంపు నివారణ పథకం అమలు జరుపుటకు నిర్ణయం జరిగింది. వరదనిరోధక పనులకైంది ముంపు నివారణ జరుపుటకు కేంద్ర ఆర్థికసహాయం కూడా మంజూరు చేయబడింది. కొండ్లు పిలిచిన తరువాత అకస్మాత్తుగా లాభదాయకంకాదనే కుంటిసాకుతో యీ పథకం పేరు మార్చి నిర్మాణాన్ని విరమించడం ఘోరమైన అన్యాయం.

వరద నివారణకు కేంద్రం ఇస్తానన్న గ్రాంటును వినియోగించుకొని బుడమేరు పథకాన్నయిలు జరిపించటం ఇష్టంలేక కుళ్ళు మోతు తనంతో ఆ గ్రాంటును పోగొట్టుకొనడాని కైవాసిద్ధపడడం, కార్యక్రమాన్ని విరమించటం మంచిదికాదు. ప్లక్ మక్కున్న మంత్రిగారప్పటికైనా చేసిన తప్పును సవరించుకొని, బుడమేటి రిజర్వాయరుతో సహా మొదటి పథకాన్నే యథాతథంగా అమలుజరపటం అవసరం.

9వ తేదీన సమావేశం కానున్న మంత్రివర్గం ఈ సమస్యను సాకల్యంగా పరిశీలించి స్కీమును యథాతథంగా అమలుపరచవలసి యుంది. లేకపోతే వ్యక్తుల ప్రతిష్ఠకు దేశశ్రేయస్సును బలిచేస్తున్నవారన్న అపఖ్యాతిని మూటకట్టుకోవలసివస్తుంది.

విద్యుత్ యంత్రాల ఫ్యాక్టరీ

ధోహ్లాల్లో నిర్మించేందుకు నిర్ణయం

ధోహ్లా, ఏప్రిల్ 5

ధోహ్లాల్లో భారీ విద్యుత్ యంత్రాల ఫ్యాక్టరీని నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిందని యూకోట్లు రూపాయల ఖర్చుతో కట్టబోయే ఈఫ్యాక్టరీకి నిర్మాణంఏమి, ఎనిమిది సంవత్సరాల్లో పూర్తి అవుతుందని అనుకుంటున్నారు. దీని నిర్మాణంలో సాంకేతికసహాయం విషయమై రెండు ప్రముఖ బ్రిటిష్ కంపెనీలతో ఒప్పందం కుదిరింది.

ఇలాంటి ఫ్యాక్టరీ మన్దేశం ఆసియా అంతటిలోకి ఇదే మొట్టమొదటిది అవుతుంది. ఇందులో పది వేల మందికి పనులు దొరుకుతాయట.

వాణిజ్య, పరిశ్రమలశాఖ, (ఆంధ్ర)

ఇందుమూలమున తెలియపరుచవలసినదేమనగా విజయవాడలోని శ్రీ వసంత్ సోపవర్క్స్ లిమిటెడ్ కంపెనీలో రు. 4,74,800 (నాలుగు లక్షల డెబ్భదినాలుగు వేల ఎనిమిది వందల రూపాయలు) విలువగల షేర్లను వ్యక్తులు మరియు సంస్థలు కొనుగోలు చేసినట్లు మంత్రిగారికి ప్రకటించడమైనది. ఈ షేర్లకు సంబంధించిన మొత్తమును ఆ కంపెనీ వారు ఇటీవల చెల్లించడమైనది. ఈ కంపెనీ ఆంధ్రప్రభుత్వ సహాయ చట్టము 1922 (ఆక్టు V ఆఫ్ 1923) (as adapted) క్రింద ఆంధ్ర ప్రభుత్వమునకు దరఖాస్తు పెట్టియున్నారు. ఆ విధంగా ప్రభుత్వము వారు సదరు షేర్లకు చందాలు వేయవలసిందిగా కోరుతూ పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయ చట్టము 1922 (ఆక్టు V ఆఫ్ 1923) (as adapted) క్రింద ఆంధ్ర ప్రభుత్వమునకు దరఖాస్తు పెట్టియున్నారు. ఆ విధంగా ప్రభుత్వము వారు సదరు షేర్లకు చందాలు వేయవలసిందిగా కోరుతూ పరిశ్రమలకు మద్రాసు-4, నెం. 20 ఆలివర్ రోడ్డు నందలి వాణిజ్య, పరిశ్రమల (ఆంధ్ర) డైరెక్టరుగారికి చేయ వలసినదిగా ఒక నోటీసు పంపబడిందిగా కోరబడుతున్నారు. ఆట్టి ఆక్షేపణలు ఏవైనా వున్నయెడల, డైరెక్టరుగారికే తరిమిలా తెలియజేయబడు తేదీన ఆయన ఆఫీసువద్ద విచారింపబడును.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, ఆంధ్ర.
మద్రాసు - 4 31-3-56

తణుకు పంచాయితీ: నోటీసు

ఈ దిగువ ఉదహరించిన సామానులు, సరుకులు చేయుటకు సెలువేయబడిన పెండ్లు, పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, తణుకు పంచాయితీ కార్యనిర్వహణాధికారి గారిచే ది 17-4-1956 వ తేదీ మధ్యాహ్నం గం. 12-0 ల వరకు తీసుకొనబడును. పెండ్లు మరతులు వగైరా వివరములు పంచాయితీ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును. పెండ్లు వాటికి ఎదురుగా మాపబడిన పెండ్లు డిపాజిట్లుతో దాఖలు చేయవలెను.

I	1.	ట్రాక్టరు: 25 H. P—4 సిలిండర్లు డీసెల్ ఇంజను అన్ని పరికరములతోసహా.	చెల్లింపవలసిన ధరావత్తు
	2.	ట్రైలరు: 2 చక్రములు గలది. అన్ని పరికరములతో సహా.	రు. 100/-
	3.	ట్రైలరు: 4 చక్రములు గలది. అన్ని పరికరములతో సహా.	
II	1.	ఎండుగడ్డి: బండి ఒకటికి 900 పౌనులు బరువుగలది.	రు. 50/-
	2.	తెలగపిండి: మణుగు ఒకటికి.	
	3.	నూలపలు: బస్తా ఒకటికి 25 కుంచములు కలది.	
	4.	తవుడు: బస్తా ఒకటికి 144 పౌనుల తూకము.	
	5.	ఉప్పు: కుంచము ఒకటికి.	
III		తెల్ల కిరసనాయిలు 4 గేలనుల డబ్బా 1 కి.	రు. 25/-
IV		ఎనామిల్లు బోర్డులు: 18" × 6" (తెలుగు లిపి)	రు. 25/-
V		గార్డ్ స్టోన్—సైజు 3'.0 × 1.3" dia, 100 సెంబర్లు	రు. 25/-
VI		సిమ్మెంటు సైపులు కాలువతోసహా సైజులు 2 అ, 1½ అ, 1 అ.	రు. 50/-

(సం) సి. [illegible]. బసవశంకరరావు,
కార్యనిర్వాహకాధికారి, పంచాయితీ ఆఫీసు, తణుకు. ది 2-4-1956.

For accuracy and satisfaction

EXPRESS

QUALITY

EXPRESS PRIMA

EXPRESS & PREFECT

WATCHES • CLOCKS • TIMEPIECES

EXPRESS WATCH CO.

78, ABDUL REHMAN ST., BOMBAY 3



Available From All Leading Dealers.

రేడియో

ఏప్రిల్ 8 ఆదివారం

విజయవాడ: (357.1 మీటర్లలో)	ఉదయం:	మద్రాసు బి. (211.3 మీటర్లలో)	ఉదయం:	హైదరాబాద్: (411.0 మీటర్లలో)	ఉదయం:
6-50 స్వాగతము;		6-50 స్వాగతము;		6-50 సుప్రభాత్;	
6-55 ప్రసారవిశేషాలు;		7-0 (శ్రీ. వా.);		6-55 కార్యక్రమవివరణ	
7-0 (శ్రీ. వా.);		7-15 ఉదయగానం;		7-0 (శ్రీ. వా.);	
7-15 ఉదయగానం;		7-30 హిందీ రికార్డులు;		7-15 సంగీతపాఠము;	
7-30 హిందీ రికార్డులు;		8-0 (ఆం. వా.);		7-45 (క. వా.);	
8-0 (ఆం. వా.);		8-15 వాద్యసంగీతం;		8-0 (ఆం. వా.);	
8-15 వాద్యసంగీతం;		8-30 సంస్కృత కార్యక్రమం;		8-15 (హిం. వా.);	
8-30 సంస్కృత కార్యక్రమం;		10-0 సంగీతకార్యక్రమం		9-15 బాలమిత్రం;	
10-0 సంగీతకార్యక్రమం		11-0 మద్రాసు వార్తలు;		10-0 సంగీతకార్యక్రమం	
11-0 మద్రాసు వార్తలు;		11-30 వినోదకార్యక్రమం;		11-30 వినోదకార్యక్రమం	
11-30 వినోదకార్యక్రమం;		12-30 చిత్రపట్ సే;		12-30 చిత్రపట్ సే;	
12-30 చిత్రపట్ సే;		12-50 (మ. వా.)		12-50 (మ. వా.)	
12-50 (మ. వా.)		1-0 భజన్;		1-0 భజన్;	
1-0 భజన్;		1-30 (ఆం. వా.);		1-30 ఆర్. బాలసరస్వతి	
1-30 గీతావళి;		1-40 గీతమాలిక;		1-50 (శ్రీ. వా.);	
1-40 హిందీలో వార్తలు		1-50 (శ్రీ. వా.);		5-30 భజన్ పట్ దీప	
1-50 (శ్రీ. వా.);		2-0 వేణువు;		5-45 భజన్;	
2-0 మద్రాసుసంగీతం;		2-15 ఆటవిడుపు;		6-0 మ. కార్యక్రమం;	
2-15 ఆటవిడుపు;		3-0 సంకీర్తనం;		6-30 నా

పారిశ్రామిక విప్లవ ప్రాంగణంలో భారతదేశం

శ్రీ నెహ్రూ ఉపన్యాసం

అలహాబాద్, ఏప్రిల్ 4

భారతదేశం నేడు పారిశ్రామిక విప్లవ ప్రాంగణంలో వున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఈ విప్లవానికి గత అయిదేళ్లనుంచీ కొన్ని పునాదులు పడ్డాయని ఆయన అన్నారు.

దేశంలో సాంఘిక విప్లవం తేవాలని అనుకొంటున్నామన్నీ, అయితే అందుకు చాలా పెద్ద మూల్యాన్ని చెల్లించవలసి వుంటుందనీ, అటువంటి మూల్యాన్ని చెల్లించడానికి ఏ దేశమూ ముందుకు పోలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆయన ద్వితీయ ప్రణాళికను ప్రవేశపెట్టి, ఇది మొదటి ప్రణాళిక కన్నా ఇంకా పెద్దదన్నారు. కాగితం మీద నాలుగు గీతలు గీసి వాటిని నాలుగు నినాదాలు పలకడానికే సమస్యలు పరిష్కారం కావాలని అన్నారు. ప్రతి దేశానికీ ఆర్థిక సమస్యా, రాజకీయ సమస్యా కూడా వుంటాయనీ, కానీ ఆర్థిక సమస్య ప్రధానమైనదనీ ఆయన అన్నారు. ప్రజల జీవనంలో ఆర్థిక పరుగెత్తవన్నారు.

ఆర్థిక స్వాతంత్ర్యసాధనకు వైకొన్న సమయంలో ఈ పంచవర్ష ప్రణాళిక వున్నదన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యం సంపూర్ణం కాజాలదన్నారు.

ద్వితీయ ప్రణాళికలో యంత్ర నిర్మాణ కర్మాగారాలు స్థాపించాలని నిర్ణయించామన్నారు. యంత్రాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకోంటూ వుండే మనం త్వరలోనే దివాలా తీయడం ఖాయమనీ, అందుచేత భారీ పరిశ్రమలను మన దేశంలో నెలకొల్పడం అత్యవసరమనీ అన్నారు.

భిలాయ్ ఉక్కు నిపుణుల జీతాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

సోవియట్ సహాయంతో నిర్మిస్తున్న భిలాయ్ ఉక్కు కేంద్రంలో ప్రస్తుతం పదిహేనువందల విదేశీయులు పనిచేస్తున్నారని మంత్రి శ్రీ కృష్ణమాచారి ఈ వేళ లోక్‌సభలో తెలియజేశారు.

చీఫ్ ఇంజనీరుకు రు 4,500 లు, అధిక నిపుణులకు రు 2,850, ప్రత్యేక నిపుణులకు రు 2,400, దుభాషీలకు రు 1,950 ల జీతం ఇస్తున్నామని చెప్పాడు. ఈ జీతాలపై ఆదాయపు పన్ను విధించడం లేదన్నారు.

వీరికి ప్రస్తుతం ఉచిత వసతి సౌకర్యం కల్పించబడిందని, ఇకముందు కూడా ఇటువంటి సౌకర్యం కల్పించాలంచే సోవియట్ ప్రభుత్వంతో సంప్రతించవలసి వుంటుందని చెప్పాడు రవ్యక్ నిపుణులకు ఇవ్వబడిన్నున్న జీతాలు, సోవియట్ ప్రభుత్వంతో సంప్రతించిన తరువాత నిర్ణయించామన్నారు.

ఈ నిపుణులు ఇదేపనిచేస్తే రష్యాలో ఎంతో జీతం ఇస్తారు అని శ్రీ కామత్ ప్రశ్నించారు. ఆ విషయం తనకు తెలియదని శ్రీకృష్ణమాచారి అన్నారు.

భిలాయ్ కేంద్రంలో పనిచేస్తున్న విదేశ సాంకేతిక సిబ్బంది, ఉక్కు-పుత్పత్తి ప్రారంభించిన తరువాత ఒక సంవత్సరం వరకు భారతదేశంలోనే వుంటారని మంత్రి తెలియజేశారు.

బళ్లారి సమస్యపై జనవాక్య నిర్ధారణ

నెహ్రూకు 82 మంది ఆంధ్ర శాసనసభ్యుల మెమొరాండం

కర్నూలు, ఏప్రిల్ 5

బళ్లారిని ఆంధ్రలో జేర్చాలన్న కోర్కెపై మైసూరు శాసనసభ్యుడు శ్రీ అంగప్ప రాజీనామా యిచ్చారనీ ఈ స్థానానికి జరిగే ఉప ఎన్నికను జనవాక్య నిర్ధారణగా తీసుకోవాలనీ కోరుతూ నేడు 82 మంది ఆంధ్ర శాసనసభ్యులు ప్రధాని నెహ్రూకు ఒక మెమొరాండం పంపారు. మెమొరాండంపై సంతకాలు చేసినవారిలో డిప్యూటీ స్పీకరు శ్రీ కట్టూరి సుబ్బారావు గారు కూడా ఉన్నారు. (వి. వి.)

కొత్తరాష్ట్రంగా పెర్చాలంటే ఇప్పుడేమిస్కీలు బిరగాలి

అధికారతీర్మానంపై ఆంధ్ర శాసనసభ చర్చలో సభ్యుల సూచనలు

కర్నూలు, ఏప్రిల్ 5

అధికార తీర్మానంపై నేడు శాసనసభలో ప్రారంభమైన చర్చలో సభ్యులు లిస్టు పాట్టి రామకృష్ణుడు (శ్రీ ఆర్. వి. రామకృష్ణుడు) మాట్లాడుతూ ఏర్పడబోయే రాష్ట్రాన్ని ఆదర్శరాష్ట్రంగా పిలకడంలో ఆంధ్రులకు ఆత్యాశ్యమేమిటని ఆడిగారు. దీనిని ఆదర్శరాష్ట్రంగా ఎలా చేస్తారో ప్రస్తుత ఆంధ్రశాసన సభకు సైలెంట్ ఇవ్వడమో లేక ఎన్నికలను నిలుపుదల చేయడమో చేయాలని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య (కాం) దీనికి సమాధానం యిస్తూ ఆదర్శరాష్ట్రమని పిలిచినంత మాత్రాన దీనికి ఎన్ని కష్టాలు జరగాలని ఎక్కడా లేదన్నారు. ఆంధ్ర తెలంగాణాల వీనిక్షణ స్వల్పమైన సరిహద్దుల సమస్యగాదనీ, రెండు పెద్ద ప్రాంతాల కలయిక గనుక దీనిని మాత్రం పిలిచినంత మాత్రాన దీనికి ఎన్ని కష్టాలు జరగాలని ఎక్కడా లేదన్నారు. ఆంధ్ర తెలంగాణాల వీనిక్షణ స్వల్పమైన సరిహద్దుల సమస్యగాదనీ, రెండు పెద్ద ప్రాంతాల కలయిక గనుక దీనిని మాత్రం పిలవడం పరుగుపందెమని భావించామన్నారు. తెలంగాణా నాయకులను సంతృప్తి పరచటానికి కూడా దీనిని కొత్తరాష్ట్రంగా పిలవాలనుకున్నామని, అంతేకాని దీనిలో వేరే అంతర్యం ఏమీలేదని అన్నారు.

శ్రీ జి. సూర్యనారాయణ (సోషలిస్టు) కోరాపుట్, పర్లాకిమిడి ప్రాంతాలను ఆంధ్రలో కలపాలన్నారు.

శ్రీ డి. గోపాలరావు (స్వ) వెనుకబడిన ప్రాంతాలకు సహాయం చేయడం పనిగా పెట్టుకుంటే కోస్తా జిల్లాల అభివృద్ధి వెనుకబడుతుందని అన్నారు.

శ్రీ పి. బసిరెడ్డి (కాం) మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలని 1953లోనూ, విశాలాంధ్ర ఏర్పడాలని ఇప్పుడు మన ఆకాంక్షలు తీవ్రతరపడటంవలన దీనినిఅవకాశంగాతీసుకొని న్యాయంగా రావలసిన ప్రాంతాలకుకూడా రాకుండా చేస్తున్నారని అన్నారు. తెలంగాణావారి వాంఛితాలన్నింటికీ లోబడకూడదన్నారు.

శ్రీ మూర్తిరాజు (కాం) మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత కోస్తా ప్రాంతాల అభివృద్ధి విషయం వెనుకబడిందన్నారు. ఇప్పుడేర్పడే రాష్ట్రాన్ని కొత్తరాష్ట్రంగని పిలువరాదన్నారు.

శ్రీ అల్లూరి బాపిరాజు (కాం) తమరాష్ట్రాన్ని కొత్తరాష్ట్రమని పిలవకూడదన్నారు. ప్రాంతీయ కాన్ఫిక్ట్, మండల సంఘాల పని అనుమానాస్పదమనిఅన్నారు. ఎన్నికలు ఉండాలన్నారు.

శ్రీ బి. అప్పారావు (కాం) సరిహద్దు సమస్యలను ఆలత్యంచేస్తే ఆ తరువాత అవి భిన్న సమస్యలవుతాయన్నారు. సరిహద్దు వివరాలను ఎన్నికల ద్వారా నిర్ణయించాలి. సరిహద్దు కమిషన్ అవసరంలేదు అన్నారు.

శ్రీ డి కొండయ్య చౌదరి (ప్రజా) ఎన్నికలు జరిగేవరకు ఈ రాష్ట్రాన్ని కొత్తరాష్ట్రమని పిలవరాదన్నారు. ఆయితే ఓటర్ల జాబితాల తయారుచేసే వారి సంఖ్య 12నుండి 6కు తగ్గించాలన్నారు.

శ్రీ ఎన్. రాములు (కాం) పర్లాకిమిడిని ఆంధ్రలో చేర్చాలన్నారు. ఎన్నికలు జరపకపోతే ఎన్నికలు ఎలా జరపాలో సూచనలు చేశారు.

అధికార తీర్మానానికి మరికొన్ని సవరణలు

కర్నూలు, ఏప్రిల్ 5

రాష్ట్రాల పునర్విభజనపై ముఖ్యమంత్రి ప్రతిపాదించిన అధికార తీర్మానంపై ఇంకా అనేకులు తీర్మానాలకు సవరణలను ప్రతిపాదించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు ఈ తీర్మానాలను ప్రతిపాదించారు. (అ) నూతన రాష్ట్రానికి పేరు 'ఆంధ్ర' అని ఉండాలి. (ఆ) శాసనసభ్యులనుండి కోటి జనాభాకు ఒక ప్రతినిధి నిష్పత్తిన ఎన్నుకొనే వారితో మండల సంఘాలను విస్తరించి పరచాలి. (ఇ) వచ్చేసంవత్సరం మే ఆంధ్ర శాసనసభకు కూడ ఎన్నికలు జరపాలి. (ఈ) సరిహద్దు కమిషన్‌ను ఏర్పరచాలి. ఫార్కాను, అవసరమైతే గ్రామాన్ని ప్రాపోపది కింగా తీసుకోవాలి. (ఉ) రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగిన వెంటనే హైదరాబాద్ గవర్నర్ బోర్డును రద్దుచేయాలి. (ఊ) ఎగువసభ నూతన రాష్ట్రానికి అవసరంలేదు.

స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర సహాయం

శాసనసభలో మంత్రి వివరణ

కర్నూలు, ఏప్రిల్ 5

స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం రు. 28,15,000 మంజూరు చేసిందని సహకారశాఖా మంత్రి శ్రీ సంజీవయ్యగారు నేడు శాసనసభా ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు. ఈ నిధి గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు, జాతీయ విస్తరణ పథకాలకు వినియోగిస్తున్నారని ఆయన తెలియజేశారు.

అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ ఈ డబ్బును జనాభా నిష్పత్తిని బట్టి, ఆయా ప్రాంతాల వెనుకబడిన స్థితిని బట్టి కేటాయిస్తానుమంత్రిఅన్నారు.

శ్రీమంద పాటినాగిరెడ్డిగారు మొదటి ప్రణాళికా కాలంలో కొన్ని కార్యక్రమాలకుఇచ్చినడబ్బు ఆయిపోయిందనీ వాటిని కొనసాగించాలంటే అదనంగా డబ్బు కావాలనీ, అందుచేత ఈ నిధి మండి డబ్బుయిస్తారా? అని అడిగారు. మంత్రి ఆ విషయాన్ని పరిశీలిస్తామని సమాధానం చెప్పారు.

బొంబాయిలో 52 మంది సత్యాగ్రహుల అరెస్టు

బొంబాయి, ఏప్రిల్ 5

బొంబాయిలో నేడు 52 మంది సంయుక్త మహారాష్ట్ర సత్యాగ్రహులను అరెస్టుచేశారు. వీరిలో 14 మంది స్త్రీలు.

రాష్ట్రాల బిల్లుకు బొంబాయి ఎగువ సభ సమ్మతి

బొంబాయి, ఏప్రిల్ 4

బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆరు గంటల చర్చ అనంతరం 31-5 ఓట్లతో రాష్ట్రాల బిల్లును ఆమోదించింది.

మహారాష్ట్రీకు చెందిన 16 మంది కాంగ్రెసు సభ్యులు ఓటింగులో పాల్గొనలేదు.

పార్లమెంటు సభ్యునికి జరిమానా

అధికారుల పైచేయి చేసినందుకు

బొంబాయి, ఏప్రిల్ 4

మధ్యప్రదేశ్ వాసి అయిన పార్లమెంటు సభ్యుడు శ్రీ భగవతీ శరణ్ ఒక ఏడాది క్రిందట ప్రభుత్వోద్యోగులపై చేయి చేసుకొన్నందుకు సాధారణ జరిమానా, ఒక రోజు జైలు శిక్షా విధించారు. శ్రీ శుక్లా జరిమానా చెల్లించారు. జైలు శిక్షను ఇంతకు ముందే అనుభవించారు.

కొత్తరాష్ట్రమని పిలవకుండా ఉండడానికే నిర్ణయం

ఆంధ్ర శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశ తీర్మానం

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, ఏప్రిల్ 5

ఆంధ్ర-తెలంగాణాల లీనీకరణ వలన ఏర్పడే రాష్ట్రాన్ని కొత్తగా ఏర్పడే రాష్ట్రాల తరగతిలో చేర్చకూడదని నేడిక్కడ జరిగిన ఆంధ్రశాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశంలో తీర్మానించారు.

ఆంధ్ర - తెలంగాణా నాయకులు సోమవారం ఇక్కడ సమావేశమై నవంబరు ఇప్పుడేర్పడే రాష్ట్రాన్ని కొత్తగా ఏర్పడే రాష్ట్రాల జాబితాలో చేర్చాలని నిర్ణయం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి గారు నిన్న శాసనసభలో ప్రవేశపెట్టిన అధికార తీర్మానంలో ఇదే విషయంగా పేర్కొన్నారు.

శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశానికి హాజరైన సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఆర్. వి రామకృష్ణరాజు గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని కొత్తగా ఏర్పడే రాష్ట్రాల జాబితాలో చేర్చితే కొన్ని ఎన్నికలు ఒకపరలసి వస్తుందన్నారు. ప్రస్తుత ఆంధ్ర శాసనసభ గడువు రెండు సంవత్సరాలు పొడిగించాలని మరో ప్రతిపాదన తీర్మానంలో ఉందన్నారు.

అనేకమంది కాంగ్రెసు సభ్యులు కూడా కొత్త రాష్ట్రమని పేర్కొనడానికి ప్రతికూలత వెల్లడించారు. లక్ష్యశుద్ధితో అధికార తీర్మానంలో ఈ ప్రతిపాదనను ఉపసంహరించాలని తీర్మానించారు.

సరిహద్దు సమస్యలపై ఓటింగ్ స్వేచ్ఛ

సరిహద్దు సమస్యల గురించిన సవరణలపై సభ్యులకు ఓటింగ్ స్వేచ్ఛ యివ్వడానికి సమావేశంవారు నిర్ణయించారు. బళ్లారి గురించి శ్రీ కాశీశ్వర రావుగారు, ఫల్గు కిమిడి గురించి శ్రీ లంకిదాసు పద్మనాభదాసుగార్లు ప్రతిపాదించిన సవరణలకు ఎలపడానికి నిర్ణయించారు.

వ్యవసాయ సమస్యలపై ఒక తీర్మానం కొనుగోలు పన్నును విధించవేవిల్లారు సమావేశంవారు ఆమోదించారు.

పశ్చిమ ఆసియాలో అమెరికా కొత్తగా పది కాన్సులేట్ కార్యాలయాలను ఏర్పాటు చేస్తుందట.

'ఆస్పత్రిపనివారి సమస్య పరిష్కరించండి'

ఆంధ్ర ముఖ్యమంత్రికి రొమ్మది రాష్ట్రీ కార్మిక సంఘాల విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 5

విశాఖపట్నం కింగ్ జార్జి ఆస్పత్రి పనివాండ్రీ, అధికారులకూ మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించి శ్రీ యం. వి. భద్రంగారు ప్రారంభించిన నిరాహార దీక్షను విరమింపజేయవలసిందిగా కోరుతూ ఈ దిగువ కార్మికసంఘాలవారు ఆంధ్ర ముఖ్యమంత్రికీ, ఉపముఖ్యమంత్రికీ, కార్మిక మంత్రికీ తంతులు పంపారు.

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఆంధ్ర ప్రొవిన్షియల్ పనివారల సంఘం, ఆంధ్రరాష్ట్ర మత్స్య పారిశ్రామిక సంఘం, ఆంధ్రరాష్ట్ర ట్రెడ్ వర్కర్స్ యూనియన్, ఆంధ్రరాష్ట్ర మోటార్ ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్, ఆంధ్రరాష్ట్ర ఆన్‌స్కిల్డ్ లేబర్ యూనియన్, స్థానిక సంస్థల పనివారల సంఘం, ఆంధ్ర రాష్ట్ర ఐ. యన్. టి. యు. సి. కార్మిక సంఘం, ఆంధ్రరాష్ట్ర చేనేత పంపిణీ, రాష్ట్ర కిన్లగీత కార్మిక సంఘం.

కాబూల్‌కు రష్యన్ డాక్టర్ల రాక

లండన్, ఏప్రిల్ 4

సోవియట్ డాక్టర్ల ప్రతినిధివర్గం నేడు కాబూల్ వచ్చింది. వీరు ఆఫ్గన్ వైద్య కేంద్రాలను సందర్శిస్తారు. కాబూల్ యూనివర్సిటీ వైద్యశాఖలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపన్యాసాలిస్తారు.

చాలబాలికలపట్లు గ్రామ పంచాయితీలబాధ్యతలు

పంచాయితీలసభలో శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

అలహాబాద్, ఏప్రిల్ 5

భారతదేశం రాజకీయంగా స్వతంత్ర మయినగాని ఆర్థికంగా ఇంకా స్వతంత్రం కాలేదనీ, ఆ రుకే ప్రభుత్వం ఇప్పటిపరకు ప్రణాళికలను అమలు జరుపుతూందనీ ప్రధాని నెహ్రూ అలహాబాదుకి 12 మైళ్ళ దూరంలో ఉన్న ఫూల్‌పూర్‌లో జరిగిన గ్రామ పంచాయితీల సభలో ప్రసంగిస్తూ అన్నారు

ప్రజలందరూ ఐక్యమై నవభారత నిర్మాణానికి తీవ్రంగా కృషి చేయాలన్నారు.

దేశంలో సోషలిస్టు సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెసూ, ప్రభుత్వమూ నిర్ణయించాయనీ, అది కట్టి శాసనాలవల్ల మాత్రమే సాధ్యం కాదనీ, అంతా ఐక్యతతో కట్టగా పని చేస్తేనే ఆ లక్ష్యం సాధ్యపడుతుందనీ ఆయన అన్నారు. కమ్యూనిటీ ప్రాజెక్టులు ఈ లక్ష్యసాధనకు తోడ్పడగలవన్నారు

పల్లెటూళ్ళలో బాలబాలికల కింద రీతి సమానంగా అభివృద్ధి పొందేందుకు అవకాశం లేకపోవడంవల్ల తాను చాల బాధపడుతున్నానన్నారు. దేశంయొక్క నిజమైన సంపద బాలబాలికలే అనీ, అందువల్ల గ్రామంలోని ప్రతి బాలబాలిక విషయంలోనూ తగిన శ్రద్ధతీసుకొని, వారికి సరియైన విద్య, బట్టలూ, ఆహారం లభించేలా మాడవలసిన బాధ్యత గ్రామ పంచాయితీలపై ఉన్నదని ఆయన అన్నారు.

బడికివెళ్ళే అవకాశం లేనటువంటి బాలుడుగాని, బాలికగాని గ్రామంలో ఒక్కరు ఉన్నాసరే ఆగ్రామ పంచాయితీ తన విద్యుక్తిధర్మాన్ని నిర్వహించడంలో విఫలమైనట్లే అన్నారు.

కులభేదాలను గురించి ప్రస్తావిస్తూ కులతత్వం ప్రజల్లో పెద్ద చిలికలు తెచ్చి, దేశంపురోభివృద్ధిని అరికట్టుతున్నదన్నారు.

స్త్రీలను గురించి చెబుతూ, పురుషులతో సమానంగా, వారితో భుజం భుజం కలిపి పనిచేసేందుకు స్త్రీలకు సమానావకాశాలు లేని దేశమేదీ అభివృద్ధి పొందజాలదన్నారు. భారత స్త్రీలకు పనులలోనూ, అభివృద్ధి చెందేందుకు అవకాశాల్లోనూ పురుషులతో సమానావకాశాలు లభించడంలేదన్నారు.

మహిళాసభలో ప్రసంగం

కమలానెహ్రూ విద్యాలయంలో శిక్షణ పొందుతున్న మహిళల సభలో కూడా నెహ్రూ ప్రసంగించారు సమాజంలోని చెడును నిర్మూలించేందుకు స్త్రీలు పాటుపడాలన్నారు.

"ప్రాచీన కాలంనుండి భారతదేశంలో కొన్ని సాంఘిక ఆచారాలు అమలులో ఉన్నాయి. వాటిలో మంచివీఉన్నాయి, చెడ్డవీఉన్నాయి. మంచివి పదిలపరుచుకొని, చెడ్డవాటిని నిర్మూలించాలి. కులతత్వం చెడ్డది. దానివల్ల మనం నష్టపడ్డాము. దేశాభివృద్ధికి కుంటుపరుస్తూందది. కాబట్టి ఆ విచారాన్ని నిర్మూలించేందుకు పోరాడాలి" అని అన్నారు.

మేలో పాక్ ప్రధాని చైనా యాత్ర

కరాచీ, ఏప్రిల్ 4

పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ అలీ మే 14 - 15 తేదీలలో చైనా వెళ్తారని, ఒక పత్రికలో వార్త వెలువడింది. ఈ వార్తలో సత్యముందో లేదో ఆధికారవర్గాలు ప్రకటించలేదు.

ఆంధ్రలో రాగిగనులు

ప్రజాసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ఆంధ్ర దేశంలో కర్నూలు, అనంతపురం, నెల్లూరు జిల్లాలలో రాగిగనులున్నట్లు తెలుస్తోందని సహజ సంపదలశాఖామంత్రి శ్రీ మాలవీయ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియ పరిచారు.

రాగిగనులను పెంపొందించడానికి భారత ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందని ఆయన చెప్పారు.

బీహార్‌లోని సింగ్‌భూం జిల్లాలో రాగి కంపెనీవారు ఇప్పుడు పాలీనా ఏదుపేలటన్నులగాని తవ్వి తీస్తున్నారన్నారు.

అరబ్ - ఇజ్రాయల్ తగాదాల పరిశీలన

హామ్మర్షెల్డ్ పంపాలని భద్రతాసమితి నిర్ణయం

న్యూయార్క్, ఏప్రిల్ 4

ఐ. రా స ప్రధాన కార్యదర్శి హామ్మర్షెల్డ్ ఆరబ్-ఇజ్రాయల్ సరిహద్దుల సమస్యలు పరిశీలించడానికి పంపాలని భద్రతా సమితి నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది. హామ్మర్షెల్డ్ అక్కడి సంక్రమణ పరిస్థితులు చక్కదిద్దుతారు.

హామ్మర్షెల్డ్ దౌత్యం ఇజ్రాయల్‌కీ, అరబ్ రాజ్యాలకీనూడా ఆమోదకరం అవుతుందనే అభిప్రాయంతోనే తానీ తీర్మానాన్ని ఆంగీకరించానని సోవియట్ ప్రతినిధి ఆర్కాడీ సోబోలేవ్ చెప్పారు. హామ్మర్షెల్డ్ తీసుకునే చర్యలన్నీ యథార్థ విరమణ ఒప్పందానికి లోబడి వుంటాయని, ఉభయపక్షాల అనుమతితో, భద్రతాసమితి అంగీకారంతో అయిలు జరిపించుడతాయని అమెరికా ప్రతినిధి లాడ్జ్ ఇచ్చిన హామీలను తాము దృష్టిలో పెట్టుకున్నామన్నారు.

తీర్మానంపై చర్చజరిగిన సందర్భంలో ఈజిప్ట్ ప్రతినిధి మాట్లాడుతూ, హామ్మర్షెల్డ్ దౌత్యానికి తాము పూర్తి సహకారం యిస్తామన్నారు. ఇజ్రాయల్ ప్రతినిధికూడా నిన్న ఇదేమాట చెప్పారు.

భారతదేశంపై పాకిస్తాన్ ఆరోపణ

తూర్పు బెంగాల్ సరిహద్దుకి సేనల్ని చేర్చుతూందట

కరాచీ, ఏప్రిల్ 5

తూర్పు బెంగాల్ సరిహద్దు ప్రాంతంలో భారత ప్రభుత్వం కొంత బలగాన్ని తన సేవల్ని కేంద్రీకరిస్తున్నదని పాకిస్తాన్ విదేశాంగ సంగ్రామ మంత్రి హమీదుల్‌హక్ చౌధరీ పాక్ జాతీయ శాసనసభలో నేడు ఆరోపించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ ఆలా అన్నారు.

కాశ్మీర్ సమస్య

పాక్ భారత ప్రధానుల సమావేశం జరిగే అవకాశం ఇప్పట్లో లేదట

అలహాబాద్, ఏప్రిల్ 5

కాశ్మీరు సమస్యను గురించి చర్చించేందుకు భారత, పాకిస్తాన్ ప్రధానుల సమావేశం ఇప్పట్లో బహుశా అవకాశం ఏమీలేదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపారు.

ఆటువంటి అవకాశం వుందా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు బదాబు చెబుతూ అలా అన్నారు.

శూలహరిజీ

పరిణామ శూలలకు, లేక కడుపు నొప్పులకు గ్యారంటీ ఔషధము. చిరకాలముగా ప్రసిద్ధిగాంచిన ఔషధ రాజము ఇట్టి శూలవారిని కనిపెట్టి నటువంటియు, పరిణామ శూలలకు స్పెషలిస్టుగానైన డాక్టర్ పి. ముత్రబ్రహ్మణ్యంగారు 1956 ఏప్రిల్ నెలలో ఈ క్రిందిదినముగా మకాం చేసెదరు.

7, 8 తేదీలలో: కన్యకాపరమేశ్వరీ సత్రం - తెనాలి,

9, 10 సభాపతిస్వాక్చరీ గుంటూరు,

11, 12 మోడరన్ కేఫ్ రెస్టారెంట్ - బెజవాడ,

13 కేసరిబిల్డింగ్ ఆంజనేయులుసత్రం ఏలూరు,

15, 16 నాగరపు బుచ్చి అబ్బాయి గారి సత్రం - రాజమండ్రి.

ఉ॥ 8 Koll మొదలు 12 Koll వరకు, మ॥ 3 Koll మొదలు సా॥ 6 Koll వరకు సంప్రదింపవచ్చును.

గమనిక మీకు మొలలబ్యాధికి గూడా చక్కని చికిత్స చేయబడును.

శూలహరిజీ డిపో

లక్ష్మీపురం, నెల్లూరు.

పక్షవాతములకు

బూమ్మా జగదేవప్ప

పరాలసిసీ స్పెషలిస్టు

నెల్లూరు

బాగు రోజు ★ కి బాగుచి రోజు

తెనాలి మచిలీపట్నము 10.



జాతీయము చేయబడిన జీవితపు భీమా

అనగా

★ భారతీయ ప్రభుత్వముచే హామీ ఇవ్వబడినది కావున సంపూర్ణ భద్రత.

★ ధారాళమైన మరియు ఒకేరకపు పాలసీ నియమములతో, కార్యసాధక సమర్థమైన సేవ.

★ మీకూ, మీ కుటుంబమునకూ ఆర్థిక స్వాతంత్ర్యము.

★ మీ దేశాభివృద్ధి కొరకు సహాయపడుటకు అవకాశమును కలిగించుట.

భారతదేశములో

జీవిత భీమా వ్యాపారముచేయు కంపెనీలచే ప్రకటింపబడినది.

NLIZ-1

ముంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త.— కొట్రుస్వామి రాజగోపాలరావు— ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, లేడింగ్ హౌస్ రోడ్, విజయవాడ. సంపాదకవర్గం.— మోటూరి హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంనేని వెంకటసుబ్బయ్య, కాట్రగడ్డ రాజగోపాలరావు.